

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 28, జులై 2026 16 పేజీలు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ పల్లెల్లో.. పెద్దలు ఒక సామెత చెబుతూ ఉంటారు. గుమ్మిలో వడ్లు.. గుమ్మిలోనే ఉండాలి.. బిడ్డలు దుడ్డెలలెక్క ఉండాలి.. అన్న విధంగా కోళ్లఫారాలలో కోడిగుడ్లు పెరిగిన ధరలకు అక్కడే ఉండగా, ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో గత రెండు నెలలుగా ఎగ్‌లెస్ మిడ్ డే మీల్స్ పిల్లలకు అందిస్తున్నారు. మూడు రోజులకు బదులుగా ఒకటి లేక రెండు రోజులు సర్కార్ బడుల్లో కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా **2498** ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు ఒక లక్ష **67**వేల మంది విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకం అందిస్తుండగా, పెరిగిన నిత్యవసర వస్తువులు, కూరగాయాలు, కోడిగుడ్ల ధరలు కొండెక్కడంతో అనేక వందలాది స్కూల్స్‌లో వారినికి మూడు సార్లు అందించవల్సిన కోడిగుడ్లు ఒకటి లేక రెండు సార్లు మాత్రమే అందిస్తున్న దారుణమైన పరిస్థితులు ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్ల ప్రభుత్వ స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థులకు వారానికి మూడు రోజులు పౌష్టికాహారమైన కోడిగుడ్డు అందడం లేదని అనేక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులకు తెగేసి చెబుతున్నారు.





మూడు రోజులు పెట్టాల్సింది..

వారానికి ఒక్కసారే..

కొండెక్కిన కోడిగుడ్ల ధరలు..
మూడు రోజులకు బదులు.. ఒకటి లేక రెండు రోజులు
కరీంనగర్ జిల్లాలో.. ఎగ్‌లెస్.. మిడ్ డే మీల్స్..

2 లో



వరి వద్దు..

ప్రత్యామ్నాయ పంటలు ముద్దు..
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: వరి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సంబంధిత అధికారులతో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మాట్లాడారు.

2 లో

రాజకీయాలే సంస్థను బలహీన పరిచాయా?



కిషన్ రెడ్డి వ్యాఖ్యలతో మళ్లీ చర్చనీయాంశమైన బకాయిలు, బొగ్గు బ్లాకులు, సంస్థ భవిష్యత్ రాజకీయ విమర్శలా.... వాస్తవ పరిస్థితుల ప్రతిబింబమా?

2లో

గోదావరిఖని , ప్రభాతవార్త: తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా, లక్షలాది కుటుంబా లకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మరోసారి రాజకీయ చర్చల కేంద్రం గా మారింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా సింగరేణి కార్మికు లు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, పారిశ్రా మిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

2 లో

రైతు వేదికల్లో విత్తనమేళాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. నూటికి **70** శాతం వరకు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం మంది రైతులు వివిధ పంటలు సాగు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో ఎక్కువగా వరి పండిస్తూ ధాన్యాగార దేశంగా భారతదేశం ప్రసిద్ధికెక్కింది.



ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాల పంపిణీ
ఎల్‌నినో ప్రభావంతో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం
ఆరుతడి పంటలు సాగు చేయాలని విస్తృత ప్రచారం
మూడు రోజులపాటు విత్తనాల విక్రయం
రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

2 లో

రాజకీయాలే సంస్థను
బలహీన పరిచాయా?

కిషన్ రెడ్డి వ్యాఖ్యలతో మళ్లీ చర్చనీయాంశమైన బకాయిలు, బొగ్గు బ్లాకులు,
సంస్థ భవిష్యత్ రాజకీయ విమర్శలా....
వాస్తవ పరిస్థితుల ప్రతిబింబమా?

గోదావరిఖని ,ప్రభాతవార్త: తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా, లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మరోసారి రాజకీయ చర్చల కేంద్రంగా మారింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. సంస్థ నష్టాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆయన చేసిన ఆరోపణలు సింగరేణి భవిష్యత్ దిశపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. సింగరేణి దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత లాభదాయక బొగ్గు సంస్థల్లో ఒకటిగా పేరొందింది. తెలంగాణ విద్యుత్ అవసరాలతో పాటు దేశంలోని పలు థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తూ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే గత కొన్నేళ్లుగా ఉత్పత్తి వ్యయాలు పెరగడం, కొత్త బొగ్గు బ్లాకుల సాధనలో జాప్యం, విద్యుత్ సంస్థల నుంచి బకాయిలు పేరుకుపోవడం, భూసేకరణ సమస్యలు, పర్యావరణ అనుమతులు వంటి అనేక అంశాలు సంస్థపై ప్రభావం చూపుతున్నాయి.ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి చేసిన ప్రధాన ఆరోపణ బకాయిల గురించే. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని విద్యుత్ సంస్థలు సింగరేణికి సుమారు రూ.54 వేల కోట్ల మేర చెల్లింపులు చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తం సంస్థకు అందితే కొత్త గనుల అభివృద్ధి, ఆధునిక యంత్రాల కొనుగోలు, భద్రతా చర్యల బలోపేతం, కార్మిక సంక్షేమ పథకాల అమలుకు ఉపయోగపడేదని అభిప్రాయపడ్డారు. నగదు కొరత కారణంగా అభివృద్ధి కార్యక్రమాల వేగం తగ్గే ప్రమాదం ఉందని కూడా సూచించారు.మరో కీలక అంశంగా బొగ్గు బ్లాకుల కేటాయింపును ఆయన ప్రస్తావించారు. 2014లో సుప్రీంకోర్టు తీర్పు అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులో వేలం విధానం అమల్లోకి వచ్చినా, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అవకాశాలను సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. అయితే కేంద్ర ప్రభుత్వం నైనీ కోల్ బ్లాక్, తాడిచర్ల కోల్ బ్లాక్2లను సింగరేణికి కేటాయించడం ద్వారా సంస్థ భవిష్యత్ ఉత్పత్తికి బలం చేకూర్చిందని పేర్కొన్నారు.ప్రస్తుతం మణుగూరు పీకేఓసీ బ్లాక్ అంశం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ బ్లాక్ సింగరేణికి దక్కాలని కేంద్రం కోరుకుంటున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ జెన్కో కూడా వేలంలో పాల్గొనడం సరికాదని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఒకే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రెండు సంస్థలు పరస్పరం పోటీ పడితే చివరకు నష్టపోయేది ప్రభుత్వ రంగమేనని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని జెన్కోను పోటీ నుంచి తప్పించాలని కోరారు.సింగరేణి నిధుల వినియోగంపైనా కేంద్ర మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. సంస్థ ఆదాయాన్ని కార్మిక సంక్షేమం, గనుల విస్తరణ, సాంకేతిక ఆధునికీకరణ వంటి అవసరాలకే వినియోగించాలే తప్ప ఇతర కార్యక్రమాలకు మళ్లించడం సమంజసం కాదన్నారు. సంస్థ బలోపేతమే లక్ష్యంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు.అయితే సింగరేణి సమస్యలు కేవలం రాజకీయ ఆరోపణలతో ముగిసిపోయేవి కావు. బొగ్గు ఉత్పత్తి పెంపు, కొత్త గనుల ప్రారంభం, భూసేకరణ, పర్యావరణ అనుమతులు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం, కార్మిక సంక్షేమం, విద్యుత్ సంస్థల బకాయిల వసూళ్ల వంటి అనేక సవాళ్లు ఒకేసారి సంస్థ ముందున్నాయి. వీటిని అధిగమించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతు న్నాయి.సింగరేణి రాష్ట్రానికే కాదు, దేశ ఇంధన భద్రతకు కూడా కీలకమైన సంస్థ. అందువల్ల రాజకీయ విమర్శలకు అతీతంగా సంస్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవడం, బకాయిల సమస్యను పరిష్కరించడం, కొత్త బొగ్గు బ్లాకులను సాధించడం, ఉత్పత్తి విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వడం, కార్మికుల సంక్షేమాన్ని కాపాడడం ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తును మరింత బలోపేతం చేయగలమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మూడు రోజులు పెట్టాల్సింది..
వారానికి ఒక్కసారే..

కొండెక్కిన కోడిగుడ్ల ధరలు..
మూడు రోజులకు బదులు.. ఒకటి లేక రెండు రోజులు
కరీంనగర్ జిల్లాలో.. ఎగ్‌లెస్.. మిడ్ డే మీల్స్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ పల్లెల్లో.. పెద్దలు ఒక సామెత చెబుతూ ఉంటారు. గుమ్మిలో వడ్లు.. గుమ్మిలోనే ఉండాలి.. బిడ్డలు దుడ్డెలలెక్క ఉండాలి.. అన్న విధంగా కోళ్లఫారాలలో కోడిగుడ్లు పెరిగిన ధరలకు అక్కడే ఉండగా, ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో గత రెండు నెలలుగా ఎగ్‌లెస్ మిడ్ డే మీల్స్ పిల్లలకు అందిస్తున్నారు. మూడు రోజులకు బదులుగా ఒకటి లేక రెండు రోజులు సర్కార్ బడుల్లో కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా 2498 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు ఒక లక్ష 67వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందిస్తుండగా, పెరిగిన నిత్యవసర వస్తువులు, కూరగాయాలు, కోడిగుడ్ల ధరలు కొండెక్కడంతో అనేక వందలాది స్కూల్స్‌లో వారినికి మూడు సార్లు అందించవల్సిన కోడిగుడ్లు ఒకటి లేక రెండు సార్లు మాత్రమే అందిస్తున్న దారుణమైన పరిస్థితులు ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్ల ప్రభుత్వ స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థులకు వారానికి మూడు రోజులు పౌష్టికాహారమైన కోడిగుడ్డు అందడం లేదని అనేక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులకు తెగేసి చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలి.. రాష్ట్ర ప్రభుత్వం వారినికి మూడు రోజులు సోమ, బుధ, శుక్రవారాలలో ఉడికించిన కోడిగుడ్లు విద్యార్థులకు మధ్యాహ్న బోజనంలో అందించాలని మిగత మూడు రోజులు పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, సాంబర్, కిచిడి, వెజ్ బిర్యాని అందించాలని మెనులో ప్రభుత్వం ఆదేశించినప్పటికి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అండిపెట్టే ఏజెన్సీల వాళ్లు పప్పులు, నూనెలు, కూరగాయాలు, గుడ్లు, మసాల దినుసుల ధరలు ఆకాశాన్నంటడంతో చేసేది ఏమిలేక, పిండి కొద్ది రొట్టె అన్న చందనంగా పలుచటి పప్పు, నీళ్ల చారుతో రోజులు వెల్లదిస్తున్నారు. అప్పుడప్పుడు కూరగాయలు, దొరికితే ఆకుకూరలు అండిపెడుతూ, కోడి గుడ్డు ఒక్కటి 8 రూపాయలు కావడంతో సర్కార్ అందిస్తున్న ఐదు రూపాయలు సరిపడకపోవడం, పెరిగిన ధరలకు అనుగుణంగా గుడ్డుకు అదనంగా రూపాయి పెంచి ఆరు రూపాయలు చేసినప్పటికి ఆ ధరలు అమలుకు నోచుకోకపోవడంతో వంటలు వండి వడ్డించే ఏజెన్సీల వారు తమకు ఏమో.. రూపాయి దొరకుతుందని ఆశపడితే.. కొండ నాలుకకు మందు వేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయినట్లయింది. దీనితో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కడో కొద్ది సంఖ్యలో తప్ప.. వందలాది పాఠశాలల్లో మూడు రోజులు విద్యార్థులకు గుడ్డు అందించడం లేదని, ప్రభాతవార్తకు ప్రత్యేక్ష విచారణలో తేలింది. ప్రభుత్వం 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రోజు 6రూపాయలు గుడ్డు పెడుతున్న రోజుల్లో అదనంగా మరో 5రూపాయలు చెల్లిస్తుంది. ఆరోవ తరగతి నుండి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు రోజుకు 8 రూపాయల చొప్పున కొడిగుడ్లకు అదనంగా చెల్లిస్తుంది. అయినప్పటికి సలసల కాగుతున్న వంటనూనెల ధరలు కూరగాయలు, పచ్చిమిర్చి ధరలు, వంటగ్యాస్ ధరలు, సామాన్యులకు అందుబాటులో లేకపోవడంతో మద్యాహ్న భోజన వండి పెడుతున్న ఏజెన్సీల వాళ్లు నిరాశ, నిస్పృహాలతో కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా గత విద్యా సంవత్సరం, ఏప్రిల్ నెల కొంత బకాయిలు, ఈ విద్యాసంవత్సరం గడిచిన రెండు మాసాల బకాయిలు అందిన పాపాన పోలేదు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించే వారు కరువయ్యారు.. ?

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్న ఏజెన్సీల వారికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆ రోజు పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బియ్యాన్ని కొలిచిఇస్తారు. వారు వండిన వంటలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లేక ఉపాధ్యాయులు రుచి, శుభ్రతను సురక్షితమైన మంచినీరును పరిశీలించవల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులలో హెడ్ మాస్టర్‌తో పాటు రుచిని పరిశీలించడానికి కలుషితంలేని పరిశుభ్రమైన ఆహారంగా విద్యార్థులతో కలిసి తింటూ వారిలో సంపూర్ణమైన నమ్మకాన్ని కలిగించడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయని ప్రభుత్వం ఆధేశాలు జారీ చేసినప్పటికి వేలాది పాఠశాలల్లో ఉపాధ్యాయులు తింటున్న పాపాన పోలేదు.. ఎక్కడ చూసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఏజెన్సీల వాళ్లు రసోయిగర్లను ఉపయోగించకపోవడం వంటలు చేయడానికి పెరిగిన గ్యాస్ ధరలకు గ్యాస్‌ను అంతంత మాత్రంగానే వాడడం. నేటికి కర్రల పొయ్యితోనే వంటలు వండుతున్న దృశ్యాలు ఎక్కడ చూసిన దర్శనమిస్తున్నాయి.

మధ్యాహ్న భోజన తనిఖీల కోసం..
కలెక్టర్ అధికారులను అధేశించాలి..

పెరుగుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ ఆశయానికి వండిన వంటలను తనిఖీలు చేసే వారు లేకపోవడంతో విద్యార్థులకు సంపూర్ణమైన ఆహారం లబించడం లేదని, సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపిల్లలకు 150 గ్రాముల భోజనం, చిన్న పిల్లలకు 100 గ్రాములు భోజనం మూడు రోజుల పాటు కోడిగుడ్లు, పప్పులు, కాయగూరలు, ఆకుకూరలు అందించాలన్న మెనులోని నిబంధనలు పాఠశాలల్లో తనిఖీలు లేక పలుచటి పప్పు, నీళ్ల చారుతోనే పాఠశాల విద్యా సంవత్సరాలు ముగిసిపోతున్నాయి. జిల్లాలో విద్యార్థులకు సర్కార్ ఆశించిన భోజనం లభించాలంటే మధ్యాహ్న భోజనం నియమ నిబంధనల ప్రకారంగా జిల్లా అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ఎంపిడివోలు, ఎమ్మార్వోలు, గ్రామ సర్పంచులు విధిగా వారానికి రెండు సార్లు అయిన తనిఖీలు నిర్వహించకపోతే సర్కార్ ఆశయాలకు తూట్లు పడి పలుచటి పప్పు, నీళ్ల చారుతోనే విద్యార్థులు బక్కచిక్కిపోక తప్పదు.. సర్కార్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై సంపూర్ణ విశ్వాసం తల్లిదండ్రులకు కలగదు. మధ్యాహ్న భోజనం విజయవంతం కావాలంటే.. మార్కెట్‌లో పెరిగిన వాస్తవ నిత్యవసర ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలని, కరీంనగర్ జిల్లా కలెక్టర్ అధికారులకు అధేశాలు జారీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

రైతు వేదికల్లో విత్తనమేళాలు

ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాల పంపిణీ
ఎల్‌నినో ప్రభావంతో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం
ఆరుతడి పంటలు సాగు చేయాలని విస్తృత ప్రచారం
మూడు రోజులపాటు విత్తనాల విక్రయం

రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. నూటికి 70 శాతం వరకు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం మంది రైతులు వివిధ పంటలు సాగు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో ఎక్కువగా వరి పండిస్తూ ధాన్యాగార దేశంగా భారతదేశం ప్రసిద్ధికెక్కింది. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఒకవైపు ప్రభుత్వం మరోవైపు రైతులు అయోమయంలో పడ్డారు. అన్నదాత అవస్థలను అర్థం చేసుకొని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను రైతులకు చూపుతున్నారు. అన్నదాత నష్టపోవద్దని ఉద్దేశంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని గ్రామాల్లో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రైతు వేదికల్లో శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. జూలై మాసం ముగుస్తున్నప్పటికీ ఆశించిన వర్షాలు కురవకపోవడంతో అన్నదాత కష్టాలు అంతా ఇంతా కాదు. పరిస్థితులను బెరీజు వేసిన ప్రభుత్వం ఆరుతడి పంటలు సాగు చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే సోమవారం రైతు వేదికల్లో విత్తన మేళాలను నిర్వహించారు. విత్తనాల విక్రయాలు కొనసాగాయి. ఈనెల 29 వరకు విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహించి రైతులకు విత్తనాలను అందజేయాలని ప్రభుత్వము ఆదేశించడంతో కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు. ఈసారి వానాకాలంలో వరి సాగు ఎకరాలు 50 శాతం మేరకు తగ్గుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులను చైతన్య పరుస్తున్నారు. లోటు వర్షపాతంతో వరి సాగు ఎకరాల విస్తీర్ణం తగ్గుతున్నట్లుగా గుర్తించిన వ్యవసాయ శాఖ సదరు భూముల్లో తక్కువ నీటి వినియోగంతో పండే స్వల్పకాలిక విత్తనాలను వ్యవసాయ శాఖ విక్రయించింది. ఆచార్య జయశంకర్ వ్యవసాయ, కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీలతోపాటు భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ, భారత నూనె గింజల పరిశోధన సంస్థ, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ, జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ నుండి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వము సేకరించి సిద్ధంగా ఉంచింది. అందులో భాగంగానే సోమవారము రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో విత్తన మేళాల కార్యక్రమాలను నిర్వహించి రైతులకు విత్తనాలను అందజేశారు. మొక్కజొన్న, కందులు, మినుములు, కూరగాయలు, పెసలు, జొన్న, పొద్దు తిరుగుడు, సజ్జ, ఆముదాలు, ఇతర పంటలు సాగు చేసేందుకు గాను విత్తనాలను తెచ్చి సిద్ధంగా ఉంచారు. రైతులకు విత్తనాలను విక్రయించేందుకు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వానికి వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ప్రతిపాదనలు పంపారు. 50 నుంచి 75 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ విషయమై ప్రభుత్వం నుండి స్పష్టత రాలేదని సమాచారం. ఒకవేళ ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చేందుకు నిర్ణయిస్తే కొనుగోలు చేసిన రైతులు పంటల సాగు లెక్కల ఆధారంగా వారి ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. విత్తనాలను కొనుగోలు చేసుకున్న సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఆయా జిల్లాల్లో పంటల సాగు ప్రణాళికలను ముందుగానే వ్యవసాయ శాఖ అధికారులు నిర్ణయించారు. అంచనాలను రూపొందించారు. అందుకు అనుగుణంగానే ఏ ఏ పంటల సాగుకు ఎన్ని క్వింటాళ్ల విత్తనాలు అవసరమో అందుకు అనుగుణంగా రైతు వేదికల్లో విత్తన మేళాలను నిర్వహించి రైతులకు విత్తనాలను అందజేస్తున్నారు. రైతులు కూడా విక్రయిస్తున్నారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేసిన రైతులు మాత్రం ఆరుతడి పంటల సాగుకు సంబంధించి విత్తనాలను విక్రయించడం లేదు. కేవలం ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు మాత్రం రైతు మేళాల్లో విత్తనాలను తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేస్తుండడంతో విద్యుత్ వినియోగం బాగా పెరిగింది. ఈ వానాకాలంలో ఇదే విధమైన వర్షాభావ పరిస్థితులు కొనసాగితే విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. భూగర్భ నీటి మట్టాన్ని పెంచేందుకు ప్రభుత్వము ఉపాధి పథకం కింద పలు చర్యలను చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించింది. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేందుకు ఇంకుడు గుంతలు, వ్యవసాయ బావులు, చెక్ డ్యాములు నిర్మించేందుకు నిర్ణయించింది. ఏ విధంగా నైనా ఎల్‌నినో ఫలితంగా ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.



ఇంటికి చేరి ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

28 నుంచి ఆగస్టు 1 వరకు ఇంటింటి సర్వే

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి చేరుకొని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అధికారులను ఆదేశించారు. ఈనెల 28 నుంచి ఆగస్టు 1 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఓటర్ల వివరాలను నమోదు చేయాలని సూచించారు.సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 'సర్' (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 80 శాతానికి పైగా ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం కోసం అధికారులు, బీఎల్‌వోలు, సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఏ ఒక్క అర్హ ఓటరు కూడా



నమోదు ప్రక్రియకు దూరం కాకుండా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రత్యేక డ్రైవ్ ద్వారా వంద శాతం సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో సరిదిద్దాలని సూచించారు.సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, కౌన్సిలర్లు, బీఎల్‌వోలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగొద్దు

ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా ఎస్ఐఆర్ విజయవంతం చేయాలి

ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి మున్సిపల్ సర్వసభ్య సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: అర్హులైన ప్రతీ ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చేందుకు చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, వార్డు అధికారులు, బిఎల్వోలు, మెప్మా ఆర్పీలతో కలిసి ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియ తీరుతెన్నులపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవితాంతం దేశ సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పట్టణంలోని 36 వార్డుల్లో ఎసఐఆర్ నమోదులో చిన్నపాటి తప్పులు కూడా జరగకుండా బిఎల్వోలు, వార్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రతీ వార్డులో ప్రత్యేకంగా హెల్ప్



డెస్క్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సిబ్బంది గడప గడపకు వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలని, ప్రభుత్వం విధించిన గడువు లోగానే ఈ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలన్నారు. తాను స్వయంగా వార్డుల్లో పర్యటించి పనులను పరిశీలిస్తానని చెప్పారు. అలాగే పట్టణాభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. స్థానిక వ్యాపారుల విజ్ఞప్తి మేరకు జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు ఉన్న 300 మీటర్ల రోడ్డును 55 ఫీట్ల మేర విస్తరించనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం స్వయంగా ఆ ప్రాంతంలో పర్యటించి వ్యాపారులతో మాట్లాడి రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. ఈ రహదారిని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్‌తో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, మొల్మూరి కమల్, మంథని నర్సింగ్, నవీద్, టౌన్ ప్లానింగ్ అధికారులు, బిఎల్వోలు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సంరక్షణ నిర్మాణాలను వేగవంతం చేయాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన 'జలసిరి' పనులను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో (వివో ప్రెసిడెంట్లు) ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షిస్తూ సంఘాల ప్రతినిధులకు, అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ డివో మాట్లాడుతూ.. జలసిరి పథకంలో భాగమైన ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాలు మరియు సమగ్ర కాంపౌండ్ పనుల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి గ్రామంలోనూ నీటి నిల్వ నిర్మాణాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామైక్య సంఘాల అధ్యక్షులు చొరవ తీసుకుని ప్రజలను మోటివేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎఇఇ, ఎఓ, ఎపిఓ, ఎపిఎమ్, సిసిలు, సిఎలు, మత్స్య శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని తరగతి గదులు, రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థుల సంక్షేమం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, సదుపాయాల గురించి ఆయన వివరంగా తెలియజేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మరియు పథకాలను విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉపయోగించుకొని, కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఖాయం అది తెలిపారు.కళాశాల సందర్శన అనంతరం, విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన విద్యాధికారి ని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

వైద్యుడిపై కేసు నమోదు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఆత్మకూర్ రమేష్ అనే వ్యక్తి ఇంటికి దుర్గంపూడి అశోక్ రెడ్డి అనే వైద్యుడు వెళ్లి చంపుతానని బెదిరించిన విషయమై కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల్లోకి వెళితే ఎస్ ఐ నవీన్ కుమార్ కథనం ప్రకారం.. మెటుపల్లి పట్టణంలోని సాయి లక్ష్మీనివాస్ హాస్పిటల్ మేనేజ్మెంట్ గా ఉన్న ఆత్మకూరు రమేష్,అదే హాస్పిటల్లో డాక్టర్ గా పనిచేసిన దుర్గంపూడి అశోక్ రెడ్డి ల మధ్య కొన్ని విషయాల్లో గొడవ కారణంగా ఆరు నెలల క్రిందట హాస్పిటల్ యూనియన్ సెటిల్మెంట్ చేసుకోగా..డాక్టర్ అశోక్ రెడ్డి అనే వ్యక్తి అశోక్ రెడ్డి పేరుతో హాస్పిటల్ ని ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్నాడని పేర్కొన్నారు.కాగా ఈనెల 26న ఆదివారం ఉదయం అశోక్ రెడ్డి బండలింగాపూర్ గ్రామంలోని ఆత్మకూరు రమేష్ ఇంటికి వెళ్లి ఇంటి గేటు కొడుతూ బూతు మాటలు తిడుతూ..బయటికి రారా నిన్ను చంపుతా అంటూ బెదిరించాడని రమేష్ భార్య ఆత్మకూరు ఉషారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

మహిళాపై బంగారు గొలుసు లాక్కోనటానికి ప్రయత్నించిన ఘటనపై విచారణ

బోయిన్ పల్లి , (ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో మహిళ మెడలో నుండి బంగారు గొలుసు లాక్కోవడానికి ప్రయత్నించిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు వేములవాడ రూరల్ సీఐ ఏ శ్రీనివాస్ తెలిపారు. కొదురుపాక గ్రామంలో కిరాణా దుకాణంలో ఒంటరిగా కొండం విజయ అనే మహిళ ఉండగా హెల్మెట్ ధరించి గుర్తు తెలియని వ్యక్తి దుకాణం వద్దకు వచ్చి సిగరెట్ ఇవ్వమని అడగగా ఇచ్చే క్రమంలో అకస్మాత్తుగా తన యొక్క మెడ నుండి గొలుసు లాక్కునే ప్రయత్నం చేశాడని కేకలు వేయడంతో స్థానికులు రావడంతో ఏమీ దోచుకోకుండా పారిపోయాడని పోలీసులకు తెలిపారు. సంఘటన స్థలాన్ని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ పరిశీలించి , బాధితురాలు స్థానికులను విచారించారు. త్వరితగతిన గుర్తించి పట్టుకునేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ నరేష్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



మండలంలో ఇటీవల దొంగతనాల ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కొడిమ్యాల ఎస్ఐ ఎ. నరేష్ కుమార్ సూచించారు. వాహన భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలను ఇంటి బయట లేదా నిర్మానుష్య ప్రదేశాల్లో ముఖ్యంగా రాత్రి వేళల్లో పార్కింగ్ చేసి వదిలి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. వీలైనంత వరకు ఇంటి ఆవరణలోనే వాహనాలను భద్రంగా నిలిపి ఉంచాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఇంటికి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు వంటి నేరాలను అరికట్టడంతో పాటు, నేరస్తులను గుర్తించడంలో కూడా పోలీసులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అప్రమత్తత, పోలీసులకు అందించే సహకారం నేరాల నియంత్రణలో కీలకమని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ షాపుల మొండి బకాయిలపై స్పెషల్ డ్రైవ్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్తజగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ ఆదేశాల మేరకు, రెవెన్యూ ఆఫీసర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కాంప్లెక్స్‌లోని షాపుల అద్దె మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ షాపు అద్దెలను వసూలు చేయడంతో పాటు, బకాయిలు చెల్లించని షాపులకు తాళాలు వేశారు.కమిషనర్ సత్యప్రణవ్ మాట్లాడుతూ, మున్సిపల్ షాపుల నిర్వాహకులు అద్దెలను సకాలంలో చెల్లించాలని, మొండి బకాయిదారులపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. బకాయిలు ఉన్న వారు వెంటనే చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.



నిలిచిపోయిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డిఎంకు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణానికి పలు రూట్లలో నిలిచిపోయిన బస్సు రూట్ లను పునరుద్ధరించాలని కోరుతూ ఆర్టీసీ డిపో మేనేజర్కు కోరుట్ల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అనూప్ రావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణానికి పలు గ్రామాల పలు గ్రామాలకు నుండి బస్సు రవాణా సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సర్వీసులను నిలిపివేయడంతో పల్లె ప్రాంతాల నుంచి ప్రజల రాక తగ్గడంతో కోరుట్ల అభివృద్ధి కుంటు పడే అవకాశం ఉందన్నారు. కోరుట్ల అర్బన్ కాలనీ, హనుమాన్ నగర్ (ఏసుకోని గుట్ట) నుండి కల్లూరు ఆదర్శ మోడల్ స్కూల్, ఖానాపూర్ కోరుట్ల వయా ఓబులాపూర్, మొగిలి పేట్, ముత్యం పేట్, ఐలాపూర్, ధాంరాజ్ పల్లి కోరుట్ల వయా మల్లాపూర్, రేగుంట, ధర్మారం, ఐలాపూర్, చింతకుంట కోరుట్ల. వయా భూషణ్ రావు పేట్, కథలాపూర్, కోరుట్ల హైదరాబాద్ ఉదయం 3 నుండి 4 గంటల మధ్య, 6 గంటల నుండి 8 గంటల మధ్య గతంలో ఉన్న ఈ సర్వీస్ లో నిలిపివేయబడ్డాయని వీటిని ఎదా స్థానంలో



నడపాలని సూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి సుదవేణి మహేష్, ఎండోమెంట్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ, కౌన్సిలర్లు ఇందూరు తిరుమల వాసు, కలాల రాధా సాయి చందు, గుగులావత్ శ్రీకాంత్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్, మేకల గణేష్, గండె నవీన్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, రాధారపు సత్య నారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కెం అశోక్, బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల నియోజకవర్గ స్థాయి జనసేన నాయకుల సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త : ఆగస్టు 8



శనివారం రోజున జరుగబోయే నిజామాబాద్ మహా సభ పార్లమెంట్ స్థాయి జనసేన పార్టీ సమావేశం కొరకు సోమవారం కోరుట్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ గ్రామ, మండల స్థాయి జనసేన పార్టీ నాయకుల సమావేశం జరిగింది. రాబోయే ఎంపీటీసీ , జడ్పీటీసీ, జీహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ నాయకులు పోటీ చేయబోతున్నారని, అందుకోసం పార్టీ తరపున నాయకులను సన్నద్ధం చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు ప్రత్యామ్నాయ పార్టీ కోసం ఎదురు చూస్తున్నారని, అది జనసేన పార్టీయే అని, అందుకోసం పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కార్యాచరణ సిద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ వీర మహిళలు వోడ్నాల సౌజన్య, కవిత, లహరి నియోజకవర్గ సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు, అడ్లగట్ట సురేష్, బసవేని రమేష్, ఎలుగందుల అజయ్, సాయి కృష్ణ, విజయ్, రంజిత్, శశి, రాజు, రాకేష్, ప్రభాకర్, గంగాధర్, ఆనంద్, గంగం అజయ్, వెంకటేష్, మారుతి, సంపత్, సంజీవ్, నిజామాబాద్ పార్లమెంట్లోని బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, బోధన్ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక భవనంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ""ఎలినోనో ఎఫెక్ట్ వర్షభావ పరిస్థితిలలో మెట్ట పంటల సాగు "" పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఎలినినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవని నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు తక్కువ నీటితో సాగయ్యే మెట్ట పంటలను ప్రాధాన్యంగా సాగు చేయాలని సూచించారు. పెసలు, మినుములు, కందులు, సోయాబీన్, వేరుశనగ, జొన్న,పొద్దుతిరుగుడు వంటి పంటలు తక్కువ నీటితో మెరుగైన దిగుబడిని అందిస్తాయని, వీటి సాగుతో పెట్టుబడి భారం తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఐలాపూర్ రైతు వేదిక లో 3 రోజుల పాటు విత్తనా మేళా ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని



వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, సర్పంచ్ రామకృష్ణ, ఏవో నాగమణి, ఏ ఈ ఓ శ్రీహరి, ఫామీనా, అనిల్, నవిత, వార్డు మెంబెర్స్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠ శాలలో డాక్టర్ భోగశంకర్ జన్మదిన సందర్భంగా స్టీల్ ప్లేట్లు పండ్లు పంపిణీ సోమవారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు తన వంతు సహ కారం అందజేయడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరు తమ జన్మదిన వివాహ వేడుకల సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా పాఠశాలల విద్యార్థులకు చేయూతనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాసరావు, పడాల నారాయణ గౌడ్, బండ రాజు, మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, హెచ్ఎం నాగుల నరహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి షాహీద్ అలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా నిల్వలు, లైసెన్సు లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్‌లు, విక్రయ విధానాన్ని పరిశీలించారు. దుకాణాల్లో ఎరువుల నిల్వలు అందు బాటులో ఉండేలా చూడా లని, రైతులకు కొరత లేకుండా సరఫరా చేయాలని వ్యాపారులకు సూచించారు. ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు.



కోరుట్ల వార్త



గోవిందారం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ చేయూత

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని గోవిందారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు దాక్షాయిని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.15 వేల విలువైన కలర్ ప్రింటర్ కమ్ జిరాక్స్ యంత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ యంత్రం పాఠశాల పరిపాలనతో పాటు విద్యార్థుల విద్యా అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా దాక్షాయిని స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కరండ్ల మధుకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధికి తమ సంస్థ తరపున సహాయ సహకారాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దురిశెట్టి సత్యనారాయణ, భూపతి తిరుపతి, వనపర్తి దశరథం, శివనూరి మల్లేశం, కుందారపు రాజేష్, నల్లపు రాజేందర్, శివనూరి రాజేష్, వనపర్తి నవీన్, దురిశెట్టి నవీన్, నాయిని దినేష్, గడేకర్ ధనరాజ్ పాల్గొన్నారు.

డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



హైదరాబాద్ డీజీపీ కార్యా లయంలో డిజిపి సీవీ ఆనంద్ ను తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపికి పూల బుకే అందజేసి ఘనంగా సన్మానించారు.

టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ గా డాక్టర్ రఘు



కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘును నియమిస్తూ టీఆరెస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కోరుట్లలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో డాక్టర్ రఘు తన అను చరులతో కలిసి తెలంగాణ రక్షణ సేనలో చేరిన సంగతి తెలిసిందే. ఆ సభలో కవిత మాట్లాడుతూ.. "డాక్టర్ రఘు చేరికతో పార్టీకి వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లైందని,కోరుట్ల నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో డాక్టర్ రఘును అసెంబ్లీకి పంపేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డాక్టర్ రఘును కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, సంస్థాగత విస్తరణకు వేగం పెరుగుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. నియామకంపై పార్టీ శ్రేణులు, డాక్టర్ రఘు అనుచరులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రిడ్జి పనులు త్వరలో చేపడతాం

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బ్రిడ్జి పనులు త్వరలో చేపట్టనున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూతాను మంత్రివర్యులు లక్ష్మ ణ్ కుమార్ ని హైదరాబార్ లో కలిసి బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో వినతిపత్రాన్ని అందజేయడం పట్ల జీవన్ రెడ్డి వాక్యాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. కేంద్ర మంత్రి జువెల్ ఓరం రాయికల్ లో జగన్నాథ్ పూర్ బ్రిడ్జి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ,వారిని ఎంపీ అరవింద్ తో ఢిల్లీలో కలిసి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు. ఎస్టీ వెల్ఫేర్ శాఖ వారి వద్ద ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కోరగా నా సూచన మేరకు కేంద్రానికి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి ప్రతిపాదనలు పంపడం జరిగింది.మంత్రివర్యులు లక్ష్మ ణ్ కుమార్ మంత్రి అయ్యాక బొర్నపల్లి జగన్నాధపూర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేశారని,తొలి సంతకం చేశారని, టెండర్ వేసిన కాంట్రాక్టర్లు పని చేయకపోవడం వల్ల మరల టెండర్ ప్రక్రియ చేపట్టాలని ,కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ,త్వరిత గతిన పనులు పూర్తి కి కృషి చేయాలని వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు.రాయికల్ పట్టణంలో మాజీ మంత్రి సీనియర్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం ప్రజలకు ఆశ్చర్యంగా ఉంది. 2012 సంవత్సరం లో సీనియర్ నాయకులు మాజీ మంత్రి బోర్నపల్లి బ్రిడ్జికి కోటి రూపాయలు మంజూరు అయ్యాయని, అధికారులతో వెళ్లి అక్కడ ప్రజలకుచెప్పారని గుర్తు చేశారు.కోటి రూపాయల నిధులు ఏమయ్యాయి అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.జీవన్ రెడ్డి మాటలకు ప్రజలు ఆశ్చర్య పోతున్నారు.ఎంపీ అరవింద్ జీవన్ రెడ్డి గతంలో కలిసి పని చేసినట్టుగానే ఇప్పుడు మళ్లీ కలిసి పని చేస్తున్నారా అని ప్రజల్లో ఆశ్చర్యం కలుగుతుంది



అన్నారు.కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకంలో భాగంగా రావాల్సిన నిధులను సీనియర్ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదు రాయికల్ ప్రెస్ మీట్ లో తెలిసిన కాంట్రాక్టర్ ను తీసుకువచ్చి పని చేయొచ్చు కదా అని అన్నారని గతంలో గణేష్ నవరాత్రుల సమయంలో జగిత్యాల పట్టణం లో నాకు తెలిసిన కాంట్రాక్టర్ పనులు చేస్తే అభివృద్ధి కి అడ్డం పడ్డారని, నేడు మళ్లీ తెలిసిన కాంట్రాక్టర్ తో పని చేయొచ్చు కదా అని అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు.సీనియర్ నాయకులు గతంలో రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఉండి బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి ఇటిక్యాల రామారావు పల్లి, రామాజీపేట,కోనా పూర్, మైతాపూర్ బ్రిడ్జిలు ఎందుకు పూర్తి చేయలేదు చెప్పాలని అన్నారు.గత 25 ఏళ్లు టిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ను వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా విమర్శించి ,నేడు రహస్య ఒప్పందంలో భాగంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు.జీవన్ రెడ్డి మాటలకు ప్రజలు ఆశ్చర్య పోతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి ఎఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి బండ శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ రాయికల్ మండల అధ్యక్షులు రవీందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్ పాదం రాజు సురేందర్ నాయక్ ప్రసాద్ మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్ భూమేష్ నక్కల రవీందర్ రెడ్డి రేపల్లె హరి కృష్ణ ,కుసరి అనిల్ ,కౌన్సిలర్ క్యాదసు నవీన్ జిల్లా వీరబత్తినీ శ్రీనివాస్ సర్పంచుల ఫోరం బొలిశెట్టి గంగారెడ్డి అబ్బూరి మల్లేశం గౌడ్ నలువల సురేష్ మహేశ్వర్ రావు విద్యాసాగర్ యూత్ నాయకులు సాయి దయల శరత్ గట్టు రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ సర్వే కొరకు బిఎల్ ఓలతో సమీక్షించిన తాహసిల్దార్

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టర్,పెద్దపల్లి ఆర్డీవో ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ సర్వే కొరకు బిఎల్ఓ లతో సమీక్షించిన జూలపల్లి మండల తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు మాట్లాడుతూ జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల బి ఎల్ ఓ లతో సమావేశం ఏర్పాటు చేసి,ఓటర్ జాబితాను పగడ్బందీగా అమలు చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రతి ఓటరు ఓటు మ్యాపింగ్ చేపించి ఏ ఒక్క ఓటరు నష్టపోకుండా వంద శాతం పగడ్బందీగా క్రమశిక్షణ తోటి బిఎల్ఓ లు పని చేయాలని మన మండలంకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ కుమార్,ఆర్ ఐ మల్లికార్జున్,బి ఎల్ ఓ ఉమా రాణి,దేవేంద్ర,రజిత వివిధ గ్రామాల బిఎల్ ఓ పాల్గొన్నారు.

భీమరపల్లిలో 10 లక్షల సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని బీమరిపల్లి గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ మూల ప్రేమ సాగర్ రెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ రంగు మల్లేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనులు చేపడుతున్నామని తెలిపారు అలాగే రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ విప్పు పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాచర్ల లింగయ్య, వార్డ్ మెంబర్ రంగు ప్రతిభ రాజేష్ గౌడ్. పందెన మధుకర్ ఇతర వార్డు సభ్యులు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా మార్చాలి

ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ పరిశీలించిన కలెక్టర్

బోధనలో రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు వినియోగించాలని పిలుపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపా ధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆధునిక బోధనా విధానాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ నగర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎస్సిఇఆర్టి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర సేవా శిక్షణ కార్యక్రమాన్ని (ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్) జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న ఖిరోబోటిక్స్ ఇన్ అకాడమిక్‌ఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రధానోపాధ్యాయులు విద్యా నాయకత్వం, విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేధస్సు (ఎఐ), వినూత్న బోధనా పద్ధతులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలలో ఆచరణలోకి తీసుకువచ్చి విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పెంచాలని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక అంశాలను బోధనలో భాగం చేయాలన్నారు. పెద్దపల్లి జిల్లా విద్యా రంగంలో ఆదర్శంగా నిలిచేలా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, ఈ శిక్షణను పాఠశాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, షేక్, విద్యాశాఖ అధికారులు, ఎస్సిఇఆర్టి ప్రతినిధులు, మాస్టర్ ట్రైనర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి

మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్ని

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని దళిత, గిరిజన హక్కుల పోరాట నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాదిగ శక్తి, భారత ఎరుకల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్ని, భారత ఎరుకల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కండెల వెంకటేష్ పాల్గొన్నారు. చేవెళ్ల సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ వంటి అగ్రనేతలు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ కింద 12 కీలక అంశాలను తొలి కేబినెట్‌లోనే అమలు చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. హామీ ఇచ్చి ఇన్నాళ్లపుతున్నా అంబేద్కర్ అభయ హస్తం అమలుపై పాలకులు స్పందించకపోవడం దళిత, గిరిజనులను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ స్థానాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై మౌనం వహించడం సరికాదన్నారు.



ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఢిల్లీ వేదికగా ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. తక్షణమే ఈ పథకాన్ని పునరుద్ధరించకపోతే ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో సంఘ నాయకులు బుల్లెట్ సుజిత్ రావణ్, మద్దెల భవాని, కండెల వెంకటేశ్వర్లు, తగరం రజిత, గంగాధరి లక్ష్మి, వనం పుల్లయ్య, బోయిని రంజిత్, ఏటా సంపత్, పల్లె రాకేష్, నేరెళ్ల మహేందర్, చొప్పదండి లక్ష్మ ణ్, ఆర్నకొండ ఈశ్వర్ దాస్, బ్యాంక్ రాజన్న, జగన్నాధం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో విత్తనమేళా

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలై 27 నుండి 29 వరకు మన జూలపల్లి మండలం అబ్బాపూర్ రైతువేదిక నందు రైతు వేదికలలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించ బడుతుందని మండల వ్యవసాయధికారిణి టి. ప్రత్యూష తెలిపారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ రైతులకు అందుబాటులోకి కందులు పిఆర్జి 176, ఎంజిజి 398, ఆముదం రకం డిసిహెచ్ 32 అందుబాటులో ఉన్నాయని అలాగే మండలంలోని డీలర్స్ దగ్గర అందుబాటులో ఉన్న కందులు,కూరగాయల విత్తనాలు అబ్బాపూర్ రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియో గపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారిణి టి. ప్రత్యూష,ఏఈఓలు జి. కిరణ్మాయి,డి. శ్రీ వాణి,డీలర్లు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఇంద్రసేన యూత్ నూతన అధ్యక్షుడు అమ్ముల పవన్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో ఇంద్రసేన యూత్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అమ్ముల పవన్‌ను టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు తన నివాసంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమ్ముల పవన్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ, యువతకు సేవా భావంతో నాయకత్వం వహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అమ్ముల పవన్‌కు సూచిం చారు. ఇంద్రసేన యూత్‌ను మరింత బలోపేతం చేసి యువత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి



జాఫర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెరుకు సమ్మయ్య, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, మల్లాపూర్ మండల మాజీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, వంగ అశోక్ యాదవ్, దామ రాజేష్, ఎట్టేం మల్లేష్, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, చిలువేరి గంగాధర్, కోరే రాజ్‌కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విత్తన మేళా - రైతులకు సువర్ణావకాశం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం రైతువేదికలో విత్తన మేళా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి ఆకుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ, జూలై 27 నుంచి 29 వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి విత్తన మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. మేళాలో కందులు, మొక్కజొన్న విత్తనాలతో పాటు కూరగాయల నారు, వివిధ రకాల కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ద్వారా మినుములు, పెసర్లు, నువ్వుల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ కూడా రైతులకు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. మండలంలోని రైతులందరూ విత్తన మేళాకు హాజరై నాణ్యమైన విత్తనాలను పొందడంతో పాటు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ అలాల వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్, సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయా గ్రామాల రైతులు, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

భద్రతకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి డీఎస్పీ రాములు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను మెట్ పల్లి డీఎస్పీ రాములు సోమవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీఎస్పీ రాములు మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతరం నిఘా ఉంచి, వారి వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు



ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో మెట్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్సై అనిల్, ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డ్రైనేజీ ఆక్రమణ తొలగించి శాశ్వత పరిష్కారం కల్పించాలి

జిల్లా కలెక్టర్‌కు 7వ, 19వ వార్డుల ప్రజలు, కౌన్సిలర్ల వినతి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డులో ప్రభుత్వ డ్రైనేజీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టడం వల్ల 7వ, 19వ వార్డుల ప్రజలు తీవ్ర మురుగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం..., 7వ వార్డులో నివాసముంటున్న ద్యావ రాశెట్టి దీపికా అరుణ్ కుమార్ ప్రభుత్వ డ్రైనేజీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో సహజంగా వెళ్లాల్సిన వర్షపు నీరు, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడిందని తెలిపారు. దీంతో ప్రతి వర్షాకాలంలో 7వ, 19వ వార్డుల్లోని కాలనీల్లో మురుగునీరు రోడ్లపై నిలిచిపోతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మురుగునీటి నిల్వ కారణంగా దుర్వాసన, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల ప్రమాదం పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపించి, ప్రభుత్వ డ్రైనేజీపై జరిగిన ఆక్రమణను తొలగించి, వర్షపు నీరు, మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, 19వ వార్డు కౌన్సిలర్ బోడ్ల ఆనంద్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

కార్గిల్ వీరులకు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు



వెల్ముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆరుగురు రిటైర్డ్ మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి దేశసేవను కొనియాడారు. సన్మానం పొందిన వారిలో నారం పట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, సిరాజ్, సంతోష్ కుమార్, రాజేష్, మల్లేష్ యాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ బొమ్మెల శివ, క్యాషియర్ జోగ జగదీశ్వర్, ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, ప్రోహోర్ తుకారాం, భాస నర్సింగరావు, మర్రి భాస్కర్, ఇల్లెందుల కిషన్, బొమ్మెల శంకర్, కోట విజయ్ కుమార్, జోగా నరేష్, ఆల్‌రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంకు సిబ్బందిని మార్చాలి

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్ర గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో సోమవారం మల్లాపూర్ లోని యూనియన్ బ్యాంకు లో హిందీ భాష వచ్చిన ఉద్యోగులతో మల్లాపూర్ మండలం పరిసర గ్రామాల ప్రజలకు బాషా సంబంధిత సమస్యలతో వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తక్షణమే తెలుగు బాష వచ్చిన ఉద్యోగులను నియమించాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ , వార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి,అల్లె లత కదుర్ల లక్ష్మి,ముష్కరి రమేష్,మొరపు లక్ష్మి,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాల పంపిణి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి సుజాత దంపతుల కుమారుడు తిరుమల్ అక్షితల కూతురు రుద్రమదేవి మొదటి జన్మదినం సందర్భంగా సోమవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాధిక,ఉపాధ్యాయులు వీర్ల వెంకటేశ్వర్లు, నాయకులు గడ్డం రాజరెడ్డి,కొండ్లెపు శ్రీనివాస్,గ్నడ్ల శివారెడ్డి, మండలోజు స్వయంభు, సతీష్ కుమార్, గౌతమి, శ్రీకాంత్ నవ్యశ్రీ, పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ నాయకుల అడ్డాగా మారిన క్యాంప్ కార్యాలయం

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి యత్నం
సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ నాయకుల అడ్డాగా మారిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అని బీ జే వై ఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజారెడ్డి ఆరోపించారు . సోమవారం సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి బీజేవైఎం నాయకులు యత్నించిగా పోలీస్ బలగాలు అడ్డుకున్నాయి. నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వైస్ చైర్మన్ దారుల సందీప్ పై ఆరోపణ వచ్చిన కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజల సమస్యలు తీర్చడానికి కాకుండా బీఆర్ఎస్ నాయకులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. అవినీతికి పాల్పడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్‌పై ఎమ్మెల్యే కేటీఆర్ తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్ సందీప్ అవినీతిలో ఎమ్మెల్యేకు వాటా ఉందా? అని అన్నారు . కేటీఆర్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లతో రాజీనామా చేయించాలన్నారు. వైస్ చైర్మన్ దార్ల సందీప్ ఉదంతంపై ఆయన మౌనం వహించడాన్ని ఖండిస్తూ కేటీఆర్ క్యాంప్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో తగిన విధంగా గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింక అనిల్ , హరీష్ ,బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

సి.పి.ఎస్ రద్దు ఓపీఎస్ పునరుద్ధరణే ధ్యేయం

సిపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ
ఆగస్టు 23 చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి
సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిసిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్ధరణే జన జాగరణ యాత్ర ధ్యేయం అని సిపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు .తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్యపరుస్తూ, సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం చేపట్టిన ఖిజనజాగరణ యాత్రఖి 17వ రోజు జిల్లా కేంద్రానికి సోమవారం చేరుకుంది. జిల్లా అధ్యక్షుడు రేగుల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. యాత్రకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, గత 22 ఏళ్లలో 2.6 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయులు సామాజిక అభద్రత లోనవుతున్నారని, దాదాపు 5,000 మందికి పైగా సిపిఎస్ ఉద్యోగులు రిటైర్ కాగా, ఏ ఒక్కరికీ నెలకు కనీసం ..5,000 పెన్షన్ కూడా అందడం లేదన్నారు . రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ హామీ లేకపోవడం ఈ విధానం యొక్క అతిపెద్ద లోపమన్నారు. ఆగస్టు 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గడ్డం వెంకటేష్, మహాదేవ్, చంద్రకాంత్, జిల్లా అధ్యక్షులు సంజీవ్ కుమార్,రమేష్ కుమార్, మహిళా కన్వీనర్ ప్రత్యూష రెడ్డి, అనిత, కవి పి.ఆర్.టి.యూ ఎల్ల కిషన్, టి పి టి ఎఫ్ దుమాల రమానాథ్ రెడ్డి, పాల్గొన్నారు

ఎలినినో ప్రభావం వల్ల రైతులకు తీవ్ర నష్టం


ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వంతడుపుల గ్రామపంచాయతీ కార్యాలయంలలో సోమవారం వానకాలం సాగు,ఎల్ నినో ప్రభావం పై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో,బోర్లలో, బావులలో నీటి మట్టాలు తగ్గడం వల్ల ఆరుతడి పంటలను వేయాలని సూచించారు.తక్కువ నీటితో సాగు చేయగల పంటలు జొన్న పెసర,మినుము,కంది,పొద్దు తిరుగుడు,ఆముదం, పంటలు సాగు చేయాలన్నారు.ఈ నెల 27 నుండి 29 వరకు రైతు వేదికల్లో ఆరుతడి పంటలకు సంబందించిన విత్తన మేళా ఉంటుందని ఏ వో ప్రవీణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,మండల అధికారి,వ్యవసాయ విస్తీరణ అధికారి,ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మరియు రైతులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సిరిసిల్ల పద్మశాలి సంఘ నేతలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త: సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నేతలు సోమవారం హైదరాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు .కేటీఆర్ కు మార్కెండేయ చిత్ర పటాన్ని అందించి, సన్మానం చేశారు .పద్మశాలి సంఘ సమస్యలు, ఇతర సమస్యల్ని కేటీఆర్ కు వివరించిన పరిష్కరించాలన్నారు. మార్కండేయ ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు .కేటీఆర్ సానుకూలంగా స్పందించి, తమకు సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు పద్మశాలి సంఘ నేతలు తెలిపారు . సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, మండల సత్యం,గాజుల బాలయ్య, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి , గెంట్యాల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు



జనరల్ నాలెడ్జ్ ఎగ్జామ్‌లో స్టేట్ టాపర్‌గా సుంచు ఇందు



ముస్తాబాద్ ప్రభాత వార్త:రాజన్న సిరిసిల్ల జిల్లా చిన్న బోనాల గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సుంచు ఇందు జనరల్ నాలెడ్జ్ ఎగ్జామ్ లో స్టేట్ టాపర్ గా నిలిచారు. చిన్న బోనాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సుంచు ఇందుకు 1000 రూపాయల నగదును సోమవారం బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల చేత ప్రతి పరీక్షలో పాల్గొంటే వారి మేథస్సు పెరుగుతుందని అన్నారు. దీనికి తోడు తల్లిదండ్రుల కృషి కూడా విద్యార్థుల వెంట ఉండాలని,పిల్లలను చిన్నప్పటినుండే పట్టుదలతో చదివిస్తే ఉన్నత శిఖరాలకు వెళతారని అన్నారు.

ఐఐటీ విద్యార్థికి కేటీఆర్ భరోసా

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు. సోమవారం ఐఐటీ లో వారణాసి లో సీటు సాధించిన సిరిసిల్ల కు చెందిన గడ దాస్ అభినవ్ కు గిఫ్ట్ ఏ స్మైల్ కేటీఆర్ తన వంతుగా సహాయ, సహకారాలు అందించారు.అభినవ్ తన తల్లిదండ్రులు లక్ష్మీనారా యణ,శ్రీలతలతో కలిసి హైదరాబాద్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.నేత కుటుంబానికి చెందిన అభినవ్ ను ఐఐటి లో సీటు సాధించడంతో కేటీఆర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థికి ల్యాప్టాప్‌ను గిఫ్ట్ స్మైల్ కింద అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, మండల సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు



సిరిసిల్ల వార్త



అన్నార్థులకు అతడొక అన్నం ముద్ద

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఈడుగురాల సురేష్ గౌడ్ఇప్పటి యువత తన కుంటుబం కోసం మరింత మెరుగైన సదుపాయాలు కల్పించు కోవాలని అనుకుం టారు కానీ అతడు అలా అనుకోలేదు ఎ వ్యాపారం చేసిన ఎదో వెలతి అతని ప్రతి క్షణం వెంటాడుతూ ఉండేది తోటి వారికి సహాయం చేయకపోతే జీవితానికి సార్థకత లేదు అనిపించేది అందుకే సామాజిక సేవే తన జీవితా శయం అనుకున్నాడు.ఆదారి లో ముందుకు వెళుతున్నాడు. వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేనివారికి అండగా నిలుస్తున్నాడు. బక్క ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేయాలని అనుకొని చేయాత స్వచ్ఛంద సేవా సంస్థను గూడెం లో ఏర్పాటు చేసి దాని సమీపాన ఉన్న గ్రామము కొండాపూర్ లో16 మంది కి నిత్యము ఆహారము అందించడం జరుగుతుంది.నిత్య అన్నదాన కార్యక్రమము ద్వారా వారి కడుపు నింపడం ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారి ఆకలి తీర్చడంలోనే నిజమైన మనస్సుకి తృప్తి ఉందని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు ఈడుగురాల సురేష్ గౌడ్ తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ముస్తాబాద్ ప్రభాత వార్త:



పోతూగల్ గ్రామానికి చెందిన జిల్లెల వెంకటేష్ కిడ్నీ వ్యాధితో ఆదివారం హాస్పిటల్ లో మృతి చెందడం జరిగింది.మృతుడి భార్య రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది.మృతునికి ముగ్గురు ఆడపిల్లలు తల్లి,తండ్రిని కోల్పోయిన వీరి కుటుంబ పరిస్థితిని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినా గోపి,మండల అధ్యక్షులు సొల్లక్రాంతి,గ్రామ ఉప సర్పంచ్ కోల కృష్ణలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద 25 వేల రూపాయలను బాధిత కుటుంబానికి సోమవారం అందించడం జరిగింది.మృతుడు వెంకటేష్ కూతుళ్ళకు భవిష్యత్తులో పై చదువుల కోసం అన్ని రకాల ఆదుకుంటామని భరోసా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమములో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,వరి వెంకటేష్,చికోటి మహేష్,నాంపల్లి కనకయ్య,రమేష్,ఆకాశ్,శంకర్, కిష్టయ్య,లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 162 దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో ఆర్జీదారుల నుండి162 దరఖాస్తులును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు .సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు వచ్చాయి. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 దరఖాస్తు రాగా, సంబంధిత శాఖ అధికారికి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు పాల్గొన్నారు

స్త్రీనిధి రుణాలతో ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చూడాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లో మహిళ సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాలతో ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చెపట్టేలా స్త్రీనిధి మరియు సెర్ప్ సిబ్బంది చూడాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం లో సోమవారం స్త్రీనిధి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో అయన మాట్లాడుతు సెర్ప్ మరియు స్త్రీనిధి సిబ్బంది సమన్యయం తో జిల్లా కి ఉన్న టార్గెట్ ని పూర్తి చేయాలనీ, బకాయిలు లేకుండా చూడాలని, డిజిటల్ పద్ధతి ద్వారా లావాదేవీలు జరిగేలా చూడాలని అన్నారు.అదనపు జిల్లా కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతు మైక్రో ఫైనాన్స్ బారిన పడకుండా గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు అండగా స్త్రీనిధి సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని,స్త్రీనిధి రుణాలు సక్రమంగా అందేలా సిబ్బంది చూడాలని అన్నారు.జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి యం. రఘువరన్, జిల్లా వ్యవసాయ అధికారి రఘువీర్,మృత్యు శాఖ అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి,జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి పి. సునీత,స్త్రీనిధి రిజనల్ మేనేజర్ రాం నారాయణ,మెప్మా ఏవో శ్రీనివాస్, జిల్లా బ్యాంక్ లింకేజి డిపియం ఎస్.రమేష్,డి.మెప్మా డి.యం. సి. సునీత,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ, కార్యదర్శి ఆమనీ, కోశాధికారి హరిత,అన్ని మండలాల ఎపియం లు, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.

ఎత్తిపోతల మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి ఖరీఫ్ సాగుకు నీరందించాలి

-రైతుల పక్షాన నినాదించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల పరిధిలోని కొల్వాయి ఎత్తిపోతల పథకం పంపుసెట్లను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం స్థానిక రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎల్లప్పుడూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారమే ఊపిరిగా పోరాడే ప్రజా నాయకుడు గా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి తన రైతు పక్షపాతాన్ని చాటుకున్నారు. ఏడాది కాలంగా కాలిపోయిన మోటార్లు, పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల సాగునీరు అందక పంటలు వేసుకోలేక అల్లాడుతున్నామని రైతులు తమ కష్టాలను జీవన్ రెడ్డి ఎదుట వెళ్లబోసుకున్నారు.రైతుల ఆవేదన చూసి చలించిపోయిన జీవన్ రెడ్డి, తక్షణమే స్పందించి విద్యుత్ శాఖ ఎస్ఈ, డిఈలతో ఫోన్‌లో మాట్లాడారు. కొల్వాయి, ఆరేపల్లి, రేకులపల్లి, కమ్మనూరు, మంగెల ప్రాంతాల్లో నిలిచిపోయిన పంపుసెట్లు, ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లేమెంట్ పనులను ఈ నెల 31 నాటికి పూర్తి చేసి, ఆగస్టు 1 నాటికి పంపుసెట్లను సిద్ధం చేయాలని అధికారులను ఖరాకండిగా డిమాండ్ చేశారు.కాలువల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ అధికారుల అలసత్వం వల్ల పంటలు ఎండిపోతే ఊరుకునేది లేదని, దానికి అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. నిధుల కొరత నెపంతో రైతుల నోట్లో మట్టి కొట్టవద్దని, ఖజానా ఖాళీ అయిందని చెబితే రైతులే స్వయంగా చందాలు వేసుకొని మరమ్మతులు చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు అని అధికారుల నిరక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీర్పూర్ మండలంలో నిలిచిపోయిన పంపుసెట్లను వెంటనే ప్రారంభించకపోతే రైతులు కలెక్టరేట్ ప్రజావాణి ఎదుట నిరసన పోరాటానికి దిగుతారని స్పష్టం చేశారు.రైతుల కష్టాలను తీర్చడానికి స్వయంగా రంగంలోకి దిగి అధికారులను నిలదీసిన జీవన్ రెడ్డి పోరాట పటిమను చూసి మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపాలి

-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ఎల్ నీనో ప్రభావంతో భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉన్నందున రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళా,నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్టులలో నీటిమట్టం తగ్గి విద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభావం పడిందన్నారు.ప్రతి నీటి బొట్టును పొదువుగా వాడుకుంటూ డ్రిప్,స్ప్రింక్లర్ల వంటి ఆధునిక బిందు సేద్య పద్ధతులను అవలంబించాలని సూచించారు.వర్షాభావం నెపంతో పొలాలను బీడుగా ఉంచకుండా కంది, పెసర,మినుము,మొక్కజొన్న,బంతి పూలు, కూరగాయలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని,వీటికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.ఎల్ నీనో పరిస్థితులపై గత నాలుగు నెలలుగా ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందని,రైతులు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సూచనలను తప్పక పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,డిఎఓ భాస్కర్,ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,ఉద్యాన అధికారి లత, శాస్త్రవేత్తలు విజయ భాస్కర్,కిషోర్,స్థానిక సర్పంచ్ మిల్కూరి శంకరయ్య,తహసీల్దార్ హకీమ్,ఏడిఏ తిరుపతి నాయక్,పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి,మాజీ సర్పంచులు కోల శ్రీనివాస్,చీర్ల నరేష్,బాలముకుందం, సర్పంచుల ఫోరం గంగారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు జయరాం,సురేష్, శ్రీకాంత్,మ్యాక్స్ చైర్మన్ గంగారెడ్డి,ఆలయ చైర్మన్ భూమన్నతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఫీజుల భారాన్ని తగ్గించాలి

ఫీజుల భారం బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో

ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:విద్యార్థులపై పెరుగుతున్న విద్యా ఫీజుల భారాన్ని తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బి జె వై ఎం) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి – బిజెపి లడాయి" కార్యక్రమంలో యువమోర్చా అధ్యక్షులు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) గారితో కలిసి పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. బోగ శ్రావణిరాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 15,000కు పైగా ప్రీ రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ విద్యార్థులు, అలాగే 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తున్న ఫీజుల సమస్యపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఉద్యమంలో భాగంగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచామని తెలిపారు. అదేవిధంగా +918239523455 నంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి ఈ ఉద్యమానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, దిటి వెంకటేష్, ఆముద రాజు,పవన్ మరియు బీజేవైఎం జిల్లా మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల డీసిఆర్బీ డీఎస్పీగా రవి కుమార్ బాధ్యతలు స్వీకరణ

-ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసిన డీఎస్పీ రవి కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా డీసీఆర్బీ(డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో)కొత్త డీఎస్పీగా రవి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నేర రికార్డుల నిర్వహణ, క్రైమ్ డేటా విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను అరికట్టడానికి కృషి చేస్తానని రవి కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కొత్త డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నేరాల గణాంకాలు, రికార్డుల నిర్వహణ, క్రైమ్ అనాలసిస్ బాధ్యతలు ఈ విభాగం చూస్తుంది.

రైతు బజార్ రహదారిపై ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

-రోడ్డుపై వ్యాపారం చేస్తున్న కూరగాయల వ్యాపారులను

రైతు బజార్‌లోకి తరలించిన ట్రాఫిక్ పోలీసులు

- ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు, మున్సిపల్ అధికారులు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని రైతు బజార్ పరిసర ప్రాంతంలో రహదారులపై కూరగాయల విక్రయాల కారణంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు టౌన్ సీఐ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, రోడ్డుపై వ్యాపారం చేస్తున్న హోలోసేల్, రిటైల్ కూరగాయల వ్యాపారులను రైతు బజార్ ప్రాంగణంలోకి తరలించారు. జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ బి. మల్లేశ్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో వ్యాపారులతో సమావేశమై రహదారులపై వ్యాపారం వల్ల ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.అధికారుల సూచనలకు వ్యాపారులు సానుకూలంగా స్పందించి స్వచ్ఛందంగా రైతు బజార్‌లోకి వెళ్లి తమ వ్యాపారాలను ప్రారంభించారు.మార్కెట్‌లో పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రైతు బజార్ ప్రాంగణంలోకి ద్విచక్ర వాహనాలు, ఆటోరిక్షాలు ప్రవేశించకుండా ప్రవేశ ద్వారాల వద్ద నిషేధ ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారాయి.ఇకపై రైతు బజార్ వెలుపల రహదారులపై కూరగాయల వ్యాపారం నిర్వహించకుండా అందరూ సహకరించాలని అధికారులు కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇక పై ఏఐ ఆధారిత పోలీస్

మూడు కమిషనరేట్లు ఆరు జిల్లాల సిబ్బందికి దశలవారి శిక్షణ

పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో ప్రారంభంపోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు -

సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై శిక్షపీటీసీలో కార్యక్రమాన్ని

ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న "పోలీస్ శాఖలో కృత్రిమ మేధస్సు మరియు సాంకేతికత" శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు. 11 దశల్లో మూడు కమిషనరేట్లు ఆరు జిల్లాల పోలీసు సిబ్బందికి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపి గౌస్ ఆలం హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు శాఖ కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు , డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 2018, 2020, 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్లకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు కమిషనరేట్లు (నిజామాబాదు, కరీంనగర్, సిద్దిపేట) ఆరు జిల్లాలకు(ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, ఆసిఫాబాద్) చెందిన పోలీసు సిబ్బందికి మొత్తం 11 దశల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ప్రతి దశలో 80 మంది కానిస్టేబుళ్లు పాల్గొంటారని, ప్రతి బ్యాచ్‌కు ఐదు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్లు వివరించారు.శిక్షణలో భాగంగా కృత్రిమ మేధస్సు ఆధారిత పోలీసింగ్, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ, సైబర్ నేరాల గుర్తింపు , నివారణ, స్మార్ట్ సర్వైలెన్స్ వ్యవస్థలు, దర్యాప్తులో సాంకేతిక వినియోగం, డేటా విశ్లేషణ, నైతిక విలువలు, గోప్యతా నిబంధనలు, చట్టపరమైన అంశాలపై నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.పోలీసు సిబ్బంది సాంకేతికంగా మరింత నైపుణ్యం సాధించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. తెలంగాణ పోలీసు శాఖను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సాంకేతికంగా మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ ఏసీపీ గంగాధర్, ఏసీపీ లు విజయపాల్ రెడ్డి, బి. నారాయణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

పారమిత విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో అద్భుత ప్రతిభ కనబరిచి ఖిహనుమ అవార్డులుఖి అందుకున్నారనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. జులై 18 నుండి 26 వరకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ,



ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక శాఖ అమరావతి, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 26వ వార్షిక జాతీయ స్థాయి కూచిపూడి నాట్యోత్సవాలు నిర్వహించారు. ఈ పోటీల్లో పారమిత పాఠశాల నుంచి 8వ తరగతి విద్యార్థిని ఎం. శాన్వి, 7వ తరగతి విద్యార్థినులు హెచ్. లాస్య శ్రీ, సిహెచ్. దేవాన్షి, ఎం. ఆరాధ్య, అలాగే 6వ తరగతి విద్యార్థులు ఏ. వైష్వి, కె. శ్రీనిధి, ప్రథమ్ మోక్షిత్, బి. ఐశ్వర్య పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. చిన్నారుల ప్రదర్శనను అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు బి.ఎన్. రెడ్డి అభినందించి ఖిహనుమ అవార్డులుఖి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, నాట్య గురువు బొమ్మిడి నరేష్ కుమార్ లు అభినందించారు.

విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ అధికారి పున్నం చందర్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో రైతు వేదికలలో విత్తన మేళా,రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు అనే కార్యక్రమం సోమవారం రోజున సుందరగిరి గ్రామ రైతువేదికలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు మూడు రోజుల



పాటు రైతు వేదికలో విత్తన మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎల్నినో కారణంగా తక్కువ వర్షపాతం నమోదు కావడంతో వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరడం జరిగింది. ఇందుకు గాను రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకుఈ విత్తన మేళా లో పెసర్లు,కందులు, మొక్కజొన్న విత్తనాలు, అందుబాటు లో ఉంచడం జరిగిందన్నారు. పాక్స్ చైర్మన్ జంగ రమణ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వరికి బదులుగా ఆరుతడి పంటలు అయిన పెసర్లు, కందులు ,మొక్కజొన్న విత్తనాలు 50 శాతం రాయితీ పై రైతులకు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ జంగ శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిఖి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి....

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 250 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అల్ఫోర్స్ లో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరై కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో అబ్దుల్ కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంతరిక్ష, రక్షణ రంగాల అభివృద్ధికి విశేష సేవలందించిన ఆయన, పోఖ్రాన్2 అణు పరీక్షల్లో కీలక బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. 2002 నుంచి 2007 వరకు రాష్ట్రపతిగా దేశ ప్రజల మనసులను గెలుచుకున్న కలాం, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందించేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ శిలాంగ్లో విద్యార్థులకు బోధిస్తూనే చివరి శ్వాస విడిచారని, యువతను ప్రేరేపిస్తూ చివరి క్షణాలను గడపడం ఆయన అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఖిభారతరత్నఖితో సత్కరించిందన్నారు.విద్యార్థులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్‌పై ఎమ్మెల్యే కవ్వంపల్లి సమీక్ష

తిమ్మాపూర్, ప్రభాత :

ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఇంటింటి గణన ప్రక్రియపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ బీఎల్ఏలు, పార్టీ మండలాధ్యక్షులు,ముఖ్యనాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా ఇంటింటి గణనను పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, పార్లమెంట్ నియోజకవర్గ సర్ ఇంచార్జీ సుంతోష్ ముదిరాజ్, మానకొండూర్ నియోజకవర్గ సర్ ఇంచార్జీ గిరి కొండల్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్(తిమ్మాపూర్), ద్యావ శ్రీనివాస్ రెడ్డి (మానకొండూర్), బండారి తిరుపతి(శంకరపట్నం), లింగాల శ్రీనివాస్ (బెజ్జంకి), మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, బొట్ల కిషన్, మాతంగి సహదేవ్, దుర్గం తిరుపతి, శానగొండ శ్రావణ్,బి.మహేందర్, బొంగోని సునిల్, తదితరులు పాల్గొన్నారు.





రైతులకు అందుబాటులో ఆరుతడి పంటల విత్తనాలు.....

వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ప్రస్తుతం నెలకొన్న ఎల్నినో వాతావరణ పరిస్థితుల కారణంగా రైతాంగం ఆరుతడి పంటల సాగు వైపు మల్లాలని జమ్మికుంట వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ అన్నారు.మండల స్థాయిలో అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతు వేదికల్లో 27.07.2026 నుండి 29.07.2026 వరకు రైతులకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశించడం జరిగిందని,ఇట్టి ఆదేశాలు అనుసరించి సోమవారం జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతువేదికలో కంది, పెసర, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయ విత్తనాలను అందుబాటులో ఉంచడం



జరిగిందని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు.అందుబాటులో ఉన్న విత్తనాలే కాకుండా ఆముదం, వేరుశెనగ, మినుములు మరే ఇతర పంటలను సాగు చేయదలచిన రైతులు ఆబాది జమ్మికుంట రైతువేదిక నందు ఉన్న స్టాల్ యజమానికి గాని, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి గానీ తెలియపరిస్తే, వాటిని సమకూర్చడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం లోటు నవంబర్ నెల వరకు ఉండే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో సాగు అయ్యే ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నేరుగా రైతులకే వారి మొబైల్ నంబర్లపై వాతావరణ సూచనలు అందిస్తూ ఆరుతడి పంటలను సాగు చేయాలని అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ఉన్న వ్యవసాయ శాఖ అనుబంధ వాట్స్‌అప్ గ్రూపులలో కూడా ఇట్టి వాతావరణ పరిస్థితులలో సాగు చేయవలసిన పంటలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు పంచుకోవడం జరుగుతుందని, రైతు సోదరులు ప్రభుత్వ సూచనలననుసరించి పంటల సాగు చేసుకుని వర్షాభావ పరిస్థితులను అధిగమించాలని కోరారు.పత్తి పంట బెట్ట పరిస్థితులకు లోనట్టయితే 191919 లేదా 13045 ఎరువులను ఎకరాకి ఒక కిలో చొప్పున నానో యూరియాతో కలుపుకొని పిచికారి చేయవచ్చుననీ తద్వారా పంట బెట్టను తట్టుకుంటుందని తెలిపారు.

ఈపీఎఫ్‌పై అవగాహన సదస్సు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త ;

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది కార్యాలయ సిబ్బందికి ఈపీఎఫ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈపీఎఫ్‌లో ఉద్యోగి నుంచి 12 శాతం, యాజమాన్యం (మున్సిపాలిటీ) నుంచి 12 శాతం చొప్పున జమ అవుతుందని వివరించారు. ఈపీఎఫ్ సభ్యుడు మరణించినట్లయితే నామినీకి సుమారు రూ 2.5 లక్షల నుంచి రూ 7 లక్షల వరకు బీమా ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని, అర్హత మేరకు భార్యకు పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం (స్టైపెండ్) వంటి ప్రయోజనాలు కూడా అందుతాయని తెలిపారు.ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈపీఎఫ్ నామినేషన్ పూర్తి చేసి, భార్య, పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజేటి రమేష్ (సెక్షన్ సూపరింటెండెంట్), జి. అనిల్ (సీనియర్ అసిస్టెంట్), జి. రాజిరెడ్డి (మున్సిపల్ మేనేజర్), ఐ రమేష్ (శానిటరీ ఇన్‌స్పెక్టర్), మున్సిపల్ కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జలసిరి కింద కమలాపూర్ దవాఖానలో కమ్యూనిటీ ఇంకుడు గుంతకు శంకుస్థాపన

భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత

ఎంపిడిఓ గుండె బాబు.

కమలాపూర్: ప్రభాత వార్త.

భూగర్భ జలాలు పెంచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా విబిజి రాంజీ పథకం కింద కమలాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మాణానికి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, కలిసి మార్కౌట్ సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోని ప్రభుత్వ స్థలాలలో వర్షపు నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకేలా చూడాలని సూచించారు. అందుకోసం అన్ని గ్రామాలలో తప్పనిసరిగా కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించాలని



తెలిపారు. అలాగే ప్రభుత్వ బోరుగాని, వ్యక్తిగత బోరుగాని నీరు లేకుండా ఉన్నచోట ఆ ప్రదేశంలో బోరు నీటిని తిరిగి భూమిలోకి పంపే నిర్మాణాలు చేపట్టాలని కోరారు. మండలంలోని సన్న, చిన్నకారు రైతుల పొలాలలో తప్పనిసరిగా పంట కుంటలు తవ్వాలని, ప్రతి రైతు తన బాధ్యతగా తన పొలంలో పంట కుంట నిర్మించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ భవనాల పైకప్పులపై పడే వర్షపు నీటిని కూడా వృధా చేయకుండా విబిజి రాంజీ పథకం కింద నీటిని నిల్వ చేసే నిర్మాణాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో సర్పంచుల సహకారంతో ఒక శుద్ధి చెరువు నిర్మాణం చేపట్టాలని సూచించారు. మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మించాలని, అవసరమైతే గ్రామ పంచాయతీ తరపునే ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించి ఇవ్వాలని కోరారు.విబిజి రాంజీ పథకంలో భూగర్భ జలాలు పెంచేందుకు జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతుకు పంట కుంట, ప్రతి గ్రామానికి ఊట కుంట, ప్రభుత్వ స్థలాలలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కాలువల చివర ఇంకుడు గుంతలు, ప్రభుత్వ భవనాల కింద నీటిని నిల్వ చేసే నిర్మాణాలు, గ్రామంలో పచ్చదనం పెంచడానికి మొక్కలు నాటడం, పండ్ల తోటల పెంపకం వంటి పనులను విరివిగా చేపట్టాలని తెలిపారు.ఈ పథకంలో రైతులకు పొలం కాలువలు, ఎస్సారెస్పీ కాలువల పూడిక తీత, చెరువుల పునరుద్ధరణ, పశువుల కొట్టాలు తదితర 338 రకాల పనులు ఉన్నాయని, వాటన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో ఉపాధి హామీ పథకం కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం 60 రోజులకు మించి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్, వైద్యశాల అధికారి చందు నాయక్, వైద్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

కారు ఓనర్స్,డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ వార్షికోత్సవం, అన్నదానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట కారు ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాంసాని శంకరయ్య, ఆధ్వర్యంలో సోమవారం హుజూరాబాద్ రోడ్డులో గల పాల కేంద్రం వద్ద దారి మైసమ్మ అమ్మవారి మొదటి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అలంకరణ కార్యక్రమం పూజారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారు డ్రైవర్స్,ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాంసాని శంకరయ్య లతోపాటు మాచర్ల వినయ్ కుమార్, మహమ్మద్ రఫీక్, సమ్మయ్య, కొమురయ్య, మిరియార్ కార్ రాజు, అక్బర్, రాజేష్, లచ్చన్న లతోపాటు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





లక్షల రూపాయల ఖర్చుతో తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల్లో..


ప్యూరీఫైర్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసిన జయన్న ఫౌండేషన్..

ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:

పరులకు సహాకారం అందించాలన్న సంకల్పం మదిలో ఉండాలే కానీ, ఏ రూపకంగానైన ధనాన్ని పోగు చేసి అన్ని వర్గాల ప్రజలకు తనవంతు సహకారంగా గత నాలుగు సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన గుడిపాటి జయపాల్ రెడ్డి, ఆయన సతీమణి సరితలు జయన్న ఫౌండేషన్ పేరుతో ఉచిత వైద్య శిబిరాలు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు అనేక సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ ఇప్పటికే కరీంనగర్ జిల్లాకే సుపరిచితులు అయ్యారు. అందులో భాగంగానే సోమవారం సుమారు 40 లక్షల రూపాయలతో 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్యూరీఫైర్ వాటర్ ప్లాంట్‌లను బిగించి, హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేసారు. హుజురాబాద్ మండలంలోని చెల్పూర్, రాజపల్లి, కాట్రపల్లి, కందుగుల, పెద్దపాపయ్యపల్లి, హుజురాబాద్, హుజురాబాద్ బాలురు, హుజురాబాద్ బాలికలు, సింగాపూర్, సిర్సపల్లి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థ సురక్షితమైన రక్షిత మంచినీటిని అందించే నిమిత్తం తాగునీటి వాటర్ ప్లాంట్‌ను జయన్న ఫౌండేషన్ ఏర్పాటు చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. చెల్పూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అశేషంగా తరలిరాగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని, వారికి నాణ్యమైన విద్యతో పాటు చక్కటి మంచినీరు, పౌష్టికమైన మధ్యాహ్న భోజనం, విలువలతో కూడుకున్న విద్యను అందించడం వల్ల వారు దేశ అభివృద్ధికి తోడ్పడుతారన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి, ఉన్నత లక్ష్యాలను అదిగమించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలో కరీంనగరన సమీపాన ఉన్న జర్ద కొత్తపల్లి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తర్వాత రెండోవ ప్రముఖ స్థానం జిల్లాలో సాధించిన చెల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు మంచి పేరుందని, ఈ పాఠశాలకు హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల నుండి గత 10 సంవత్సరాలుగా విద్యార్థులు ఇక్కడికి చదువుకోవడానికి రావడం ఈ పాఠశాల చక్కటి క్రమశిక్షణ, అంతకుమించిన బోధన విషదమవుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరింత కష్టపడి చెల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దాలని హుజురాబాద్ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెల్పూర్ ఉన్నత పాఠశాల ఒక రోల్ మోడల్‌గా నిలవాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. స్వచ్ఛంద ప్రజాసేవ కార్యక్రమాలు హుజురాబాద్ నియోజకవర్గంలో విరివిగా అందిస్తున్న గుడిపాటి జయపాల్‌రెడ్డి దంపతులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అభినందించారు. అనంతరం జయన్న దంపతులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ అనురాధలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండ శ్రీనివాస్, రాజపల్లి గ్రామ సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, చెల్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు పంజాల సదానందం గౌడ్, తిరుమల్, ముత్యం రాజు, హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గందె శ్రీనివాస్, కాల్వ రాం రెడ్డిలతో పాటు పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి. మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ



హక్కుదారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని, తనపై భౌతిక దాడికి పాల్పడుతున్నారని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్ డి ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాలి

సిపిఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్

ఆసుపత్రిని సందర్శించిన సిపిఎం నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. సీపీఐ ఎం పార్టీ పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. రోగులు తెలిపిన వివరాల ప్రకారం, కొంతమంది వైద్యులు రోగులను సరిగా పరీక్షించకుండానే మందులు రాస్తున్నారని, తమ ఆరోగ్య సమస్యలను వివరించుకునే అవకాశం కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోగిని శ్రద్ధగా పరీక్షి ంచి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్న తరువాతే చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి కావడంతో ప్రతిరోజూ అధిక సంఖ్యలో ఓపీ రోగులు వస్తున్నారని, ప్రస్తుతం ఉన్న ఓపీ విభాగంపై భారం పెరుగుతున్నందున ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అదనంగా మరో ఓపీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆధునిక వైద్య సేవల కోసం అత్యవసరమైన సిటీ స్కాన్ మరియు ఎంఆరఐ స్కాన్ సదుపాయాలను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి జ్యోతి, సిపెల్లి రవీందర్, జిల్లా నాయకులు మోదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, నరేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ విద్యనందించాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేసిన టీయూడబ్ల్యూజే నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 200 మంది వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని తెలిపారు. వారందరి పిల్లలకు రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి పూర్తి ఉచితంగా, మరొకరికి 50 శాతం రాయితీతో విద్యను అందించారని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లాలోని



ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, మిగిలి ఉన్న అర్హులైన జర్నలిస్టులకు కూడా కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్షకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవి కుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, నల్లపు తిరుపతి, మార్పాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే గురుకుల బాలుర జూనియర్ కళాశాలలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు, బాలికల జూనియర్ కళాశాలలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులోకి ఉన్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న సీట్లు, పదవ తరగతి మార్కులు, రిజర్వేషన్ కేటగిరి ప్రకారం కేటాయించబడతాయని పేర్కొన్నారు. మార్చి 2026లో పదో తరగతి ఉత్తీర్ణులై 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని చెప్పారు. అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9550446246 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



ఉద్యమకారుల గుర్తింపుపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

ఓదెల, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు 679 జీవో అమలు దిశగా ఆరుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, జర్నలిస్టులు, మహిళలు, విద్యార్థులు, కవులు, కళాకారుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, కమిటీ సభ్యులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఓదెల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల హామీల మేరకు ఉద్యమకారుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు నిర్మించుకునేందుకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం, నెలకు రూ.25 వేల పెన్షన్, హెల్త్ కార్డు, ఉద్యమకారుల పిల్లలకు విదేశీ విద్యా సహాయం, ఉచిత బస్సు, రైలు పాస్‌లు తదితర సంక్షేమ పథకాలను ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో స్టేట్ జర్నలిస్టుల ఫోరం కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పలకల నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కందుల అశోక్ పటేల్, జిల్లా కార్యదర్శి తోట్ల రాములు, మాజీ మండల అధ్యక్షుడు పెండెం కొమురయ్య, పల్కపాటి సదానందం, రాచర్ల ఓదెలు, గుగులోత్ పరశ నాయక్, కరక మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలసిరి అమలులో మహిళా సంఘాలు ముందుండాలి

ఇంకుడు గుంతల ఏర్పాటుపై మహిళా సంఘాలకు అవగాహన

ఎంపీడీవో దివ్య దర్శన్ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: జలసిరి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో దివ్య దర్శన్ రావు అన్నారు. సోమవారం మండల మహిళా సమైక్య భవనంలో గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలినినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున భూగర్భ జలాల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విబిజి-ఆర్ఎంజి పథకం కింద ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతు పొలంలో పంట కుంట, ప్రతి గ్రామానికి ఊట కుంట, బోరు బావుల రీఛార్జి నిర్మాణం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు జరిగేలా గ్రామైక్య సంఘాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి దేవకీదేవి గ్రామాల్లో పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై గ్రామైక్య సంఘాల అధ్యక్షులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి వనరుల సంరక్షణకు మహిళా సంఘాలు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కనకయ్య, ఏపీఓ మల్లీశ్వరి, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శి, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

చొప్పదండి సంఘాన్ని దేశంలోని అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలపాలి

నేడు పదవుల కోసం నేతల్లో స్వార్థం నెలకొంది

ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డికి పదవి వచ్చింది

కమ.శిక్షణతో జిల్లాలో అత్యున్నత స్థాయిలో ఉంటాడు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





చొప్పదండి,ప్రభాతవార్త: దేశంలోనే చొప్పదండి ప్రాథమిక సహకార సంఘానికి మంచి గుర్తింపుతో పాటు, రైతులకు సేవలో ముందుందని ఇలాంటి సంఘాన్ని నూతన పాలకవర్గం మరింత ముందుకు తీసుకువెళ్లి దేశంలోనే అన్ని సంఘాలకు ఆదర్శ సంఘంగా నిలిపి పేరు తీసుకు రావాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో నూతన పాలకవర్గ ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నేడు రాజకీయాల్లో స్వార్థం కొనసాగుతుందని, పదవుల కోసం రాజకీయాల్లో పోటీ పడుతున్నారని, కానీ నిస్వార్థంగా పార్టీ కోసం ఎలాంటి పదవులు ఆశించకుండా పనిచేసేవారు కొందరే ఉంటారని అలాంటి వారిలో శ్రీనివాస్ రెడ్డి ముందుంటారని, ఏనాడు కూడా పదవి ఆశతో పని చేయలేదని, తాను చాలా ఏళ్ల నుంచి పరిశీలిస్తున్నానని ఉన్నతమైన లక్షణాలు కలిగిన శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో జిల్లాలోనే ఉన్నత స్థానంలో శ్రీనివాస్ రెడ్డి కొనసాగుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఆశీర్వాద సభకు తరలి రావడంతో నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, ఓలుగత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, సర్పంచులు కర్రె ప్రేమలత శ్రీనివాస్, చొక్కాల తిరుపతి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, బంధారపు అజయ్ కుమార్, వేణుగోపాల్ రాజు, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, మునిగాల రాజేందర్, పురం రాజేశం, మునగాల సుధాకర్, కోలపురి శ్రీకాంత్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, వడ్నూరి అజయ్ కుమార్, మహేష్ ని మల్లేశం, కళ్యాణపు శ్రీనివాస్, బొడిగ శ్రీనివాస్, చాంద్ పాషా, డైరెక్టర్లు మారు తిరుపతిరెడ్డి, తాళ్ల పెల్లి పద్మ, గంకిడి కృష్ణారెడ్డి, కొట్టే చందు, చొక్కాల కనకయ్య పలువురు పాల్గొన్నారు.

తీరనున్న విద్యార్థుల వ్యథ

సీఎస్సార్ నిధులతో శౌచాలయ నిర్మాణం

చొరవ చూపిన కేంద్ర సహాయ మంత్రి సంజయ్

చొప్పదండిలో ఆరంభమైన 5 టాయిలెట్ల నిర్మాణ పనులు



చొప్పదండి,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శౌచాలయం లేక పడుతున్న దురవస్థను చూసి కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. విద్యార్థుల దురవస్థను తొలగించేందుకు సిద్ధ మయ్యారు. వివరాల్లోకి వెళితే...కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 227 మంది బాలురు ఉన్నారు. వీరందరికి కలిపి కేవలం ఒకే ఒక్క టాయిలెట్ ఉంది. అత్యవసర వేళల్లో విద్యార్థులు నరకయాతన ను అనుభవిస్తున్నారు. గంటల తరబడి వరుసలో నిలబడి అవస్థలు పడుతున్నారు. ఈ తీరుపై వారి వ్యథ తో కూడిన వార్త కథనాన్ని చూసి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే అక్కడ విద్యార్థుల బాధలు తీరే విధంగా శౌచాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు.ప్రభుత్వ నిధులతో అనుమతులు, టెండర్లు ఆలస్య మవుతునందని భావించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్(సీఎస్ఆర్) నిధులతో నిర్మాణానికి చొరవ చూపించారు. మంత్రి ఆదేశాలతో మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులు హెచ్ పి సి ఎల్ కు సంబంధించిన సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాల ప్రాంగణంలో 5 మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సోమవారం నిర్మాణానికి ముగ్గు పోశారు. వీలైనంత తొందరగా మూత్రశాలలను నిర్మించి విద్యార్థుల వెతలను తీరుస్తానని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మంత్రి తీసుకున్న నిర్ణయం, సంస్థ తోడ్పాటుకు పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా పాలన ప్రభుత్వంపై విశ్వాసంతోనే కాంగ్రెస్‌లో చేరికలు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల తో దూసుకెళుతున్న ప్రజా ప్రభుత్వం పై విశ్వాసంతోనే బిజెపి ,బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, సోమవారం మల్యాల మండలం పోతారం తాజా మాజీ ఎంపిటిసి కొల్లూరి గంగాధర్ బిజెపి పార్టీకి విడిచి కాంగ్రెస్ లో చేరారు, ఈ సంద ర్భంగా ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరగా ఆయనకు ఎమ్మెల్యే సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలన, చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి పనులను చూసి స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని అన్నారు, కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల జిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నక్క అనిల్ నూకపల్లి, రాంపూర్ గుడిపేట, మనాల, సర్వపూర్, సర్పంచులు, మిఠ్ఠీ శ్రీను, బద్దం తిరుపతి రెడ్డి, అంజిరెడ్డి, జంగిలి హన్మంత్, పాపారావు, సీనియర్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, మ్యాక లక్ష్మణ్, ఉపసర్పంచ్ కటకం వినయ్ వెల్మ కృష్ణారెడ్డి, శనిగరపు తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి,బండి రవి, బివి రమణ, నరసింహారెడ్డి, కంటే అరుణ్ పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందండి

సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పి ఎ సి ఎస్ లో సోమవారం మండల కేంద్రములో విత్తన మేళా తేదీ 27 నుంచి 29 వర కు ఉంటుంది. విత్తన మేళాలో సందర్శన రూపంలో (స్టాల్) ఆరుతడి పంటల విత్తనాలు కంది, మొక్కజొన్న, వివిధ రకాల కూరగాయ విత్తనాలు అందు బాటులో ఉన్నాయి. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. ప్రియ దర్శిని కార్యక్రమంను ఉద్దేసించి రైతులకు ఎల్నినో ప్రభావం ప్రస్తుత వర్షపాతం పరిస్థితిని తెలియజేస్తూ రైతులకు ఆరుతడి పంటలు వేసుకోవాలని తెలిపారు. ఎల్నినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు నాట్లు వేసుకుంటున్నారు కానీ ఈ వర్షపాతం వరి సాగుకు సరిపోదు కావున రైతులు గమనించి వరి సాగు తక్కువగా చేసుకోవాలని వరినాట్లు కాకుండా ఆరుతడి పంటల వైపు వెళ్లాలని తెలిపారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు అయినట్టి అపరాలు పెసర, కంది, నూనెగింజ పంటలు, కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులు దృష్టి పెట్టాలని తెలిపారు. ఉద్యానశాఖ అధికారి స్వాతి రైతులను ఉద్దేసించి ఆయిల్ పామ్ మొక్కలు 90 శాతం సబ్సిడీ పై ఒక మొక్కను 20 రూపాయలకె రైతుకు ఇవ్వడంతో పాటు 70 నుంచి 90 శాతం సబ్సిడీ పై డ్రిప్ పరికరాలు,ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు రైతుల ఖాతాల్లో జమచేయబడటం జరుగుతుంది.ఇతర పంటలలా కాకుండా ప్రతి నెల దిగుబడి వస్తుంది, 30 సంవత్సరాల వరకు దిగుబడి కొనసాగును. ఆయిల్ పామ్ లో కోతుల బెడదలేని, ప్రకృతి వైపరీత్యాలకు నష్టం వాటిల్లని, ఖచ్చితమైన మార్కెట్ వ్యవస్థ కలిగి , స్థిరమైన ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ పంట సాగు చేసి రైతులు అధిక ఆదాయాన్ని పొందగలరని, ఆసక్తి గల రైతులు వ్యవసాయ, ఉద్యాన అధికారులను లేదాఆయిల్‌ఫెడ్ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసు కోవాల్సిందిగా ఉద్యాన శాఖ ద్వారా చొప్పదండి ఉద్యాన అధికారి కె. స్వాతి తెలిపారు. ఆయిల్ పామ్ పంటకే కాకుండా ఇతర కూరగాయలు, పండ్ల తోటలకు కూడా డ్రిప్ పరికరాలు, స్ప్రింక్లర్ యూనిట్లు అందజేయబడును అని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏ డి ఏ ప్రియదర్శిని కోరారు. కార్యక్రమంలో చొప్పదండి ఏ డి ఏ వి. ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి లీ.మమత , హెచ్ ఓ స్వాతి, ఏ ఈ ఓ లు రమ్య జోత్స్నా, కవిత, సంపత్ , యోగేశ్వర్, హెచ్ ఈ ఓ ప్రభాకర్ అధికారులు, డ్రిప్ ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

భూభారతి ఆర్ సర్వేపై అవగాహన కలిగి ఉండాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



కోనేరుపల్లి గ్రామంలో సోమవారం భూభారతి రీసర్వే పై గ్రామ రైతుల అవగాహనలో రైతులకు సూచనలు , సలహాలు తహసీల్దార్ పి.నవీన్. కుమార్ ఇచ్చారు. ఏడి కిషన్ రావు, ఎంపీడీవో వేణు గోపాలరావు, ఇనస్పెక్టర్ రామేశ్వర గణపతి, సర్పంచ్ వేణుగోపాల రాజు, సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ ఐ త్రిపాల్ సింగ్,గ్రామపాలన.అధికారి వీరేందర్ పంచాయతీ కార్యదర్శి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ

చందుర్తి/ ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై ప్రతి ఓటరికి అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపు నిచ్చారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంతో పాటు రామన్నపేట,జోగాపూర్ గ్రామాల్లో పోలింగ్ బూత్ ఏజెంట్లు,సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ప్రతి ఓటు ఎంతో కీలకమైందని,నిక్షిప్తంగా పరిశీలించి అర్హత కలిగి ఉన్న ఒక్క ఓటును కూడా తప్పిపోకుండా చూడాలని సూచించారు. భూత్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఓటర్ ప్రక్రియను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ



చిలుక పెంటయ్య,ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్,ఏనుగుల శ్రీనివాస్, కో ఆప్షన్ మాజీ సభ్యుడు బత్తుల కమలాకర్, సర్పంచులు,మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు,అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు,

పంట పొలాన్ని తొలగించిన అటవీశాఖ అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వట్టిమల్ల గ్రామంలో అటవీ భూమిలో సాగు చేసిన వరి పంటను అటవీశాఖ అధికారులు సోమవారం ఎక్సవేటర్ సాయంతో తొలగించారు. గ్రామానికి చెందిన గిరిజన రైతు లకావత్ రెడ్డి తనకు ఉన్న పట్టా భూమి పరిధిని దాటి అదనంగా అటవీ భూమిని చదును చేసి వరినాటు సాగు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ విషయమై పలుమార్లు రైతుకు హెచ్చరికలు జారీ చేసి, ఆక్రమించిన అటవీ భూమిలో సాగు చేయవద్దని సూచించినప్పటికీ ఆయన పట్టించుకోకుండా సాగు



కొనసాగించారని అధికారులు పేర్కొన్నారు. దీంతో నిబంధనల ప్రకారం ఎఫ్ఎస్వో భూలక్ష్మి ఆధ్వర్యంలో ఎక్స వేటర్ సాయంతో అటవీ భూమిని పునరుద్ధరించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అటవీ భూముల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, అటవీ సంపద పరిరక్షణకు చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. అయితే రైతు లకావత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో సాగు కోసం ఇచ్చిన భూమిలోనే పంటను వేశానని తెలిపారు. కానీ అధికారులు మాత్రం ఎలాంటి సమాచారం లేకుండా పంట పొలాన్ని చదును చేశారని ఆరోపించారు.

అబ్దుల్ కలాం ఆశయసాధనకు కృషి చేయాలి

చందుర్తి/ ప్రభాతవార్త



అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శమని,ఆయన దేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అమరవీల స్థూపం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా అనేక రూపకల్పనలు చేసి నేటి యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమై వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య,ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు,ఏఎంసీ మాజీ చైర్మన్లు అశోక్,శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బూరుగు పల్లిలో కొబ్బరి మొక్కలు నాటిన

ఎమ్మార్వో ఎండి జలీల్ మోయిన్ నుద్దిన్

బోయిన్‌పల్లి మండలం,(ప్రభాత వార్త) బోయిన్ పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా బూరుగు పల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎండి జలీల్ మోయిన్ నుద్దీన్ గ్రామంలో కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. చెట్లను అధికంగా పెంచితే భవిష్యత్తులో మానవాళికి ఎంతో గాను ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి ,గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య వార్డు సభ్యులు అక్కరాజు తిరుపతి, అతికం రాజశేఖర్ గౌడ్,కల్లేపల్లి మమత, బరిగే రాధా, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ రమేష్‌ను పరామర్శించిన చల్మెడ

చందుర్తి/ ప్రభాతవార్త



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ మాజీ సర్పంచ్ కోమ్ము రమేష్ కు ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స జరగగా సోమవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.చెల్మెడ వెంటమండల అధ్యక్షుడు ఎల్లయ్య,నరేష్ లు ఉన్నారు.

తీగలు తొలగించి..సమస్య పరిష్కరించి

వార్త కథనానికి విద్యుత్ అధికారుల స్పందన

హర్షం వ్యక్తం చేసిన రైతు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ఈదురుగాలులకు తెగిపడిన విద్యుత్ తీగాలను సరిచేయడంలో విద్యుత్ అధికారులు నిరక్ష్యం వహించడంతో రైతుకు ఇబ్బందిగా మారింది. వార్త దినపత్రికలో పైసలిస్తే.. తీగల్ తీస్తా అనే శీర్షిక ప్రచురితమైంది. ఈక్రమంలో సోమవారం సెస్ ఏఈ దివ్య స్పందించి తెగిపడిన విద్యుత్ తీగలను విద్యుత్ సిబ్బందితో తొలగించి సమస్యను పరిష్కారించారు. వార్త కథనంతో సమస్య పరిష్కారం కావడంతో సదరు రైతు హర్షం వ్యక్తం చేశారు

సామాజిక సేవలో విద్యార్థులు ,యువత ముందుండాలి

సామాజిక సేవకులు ,యువ నాయకులు ఐల శివ రామ్

బోయిన్ పల్లి మండలం, (ప్రభాత వార్త)



సామాజిక సేవలో విద్యార్థులు యువత నిరంతరం ముందుండి సమాజానికి ఎంతో గాను దోహదపడాలని సామాజిక సేవకులు యువ నాయకులు ఐల శివ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా మహనీయులైన స్వామి వివేకానంద అంబేద్కర్ జ్యోతిబాపూలే లను స్ఫూర్తిగా తీసుకొని తమ యొక్క లక్ష్యాలను సాధించాలని తద్వారా సమాజానికి ఎంతో గాను ఉపయోగపడ్డ వారు అవుతారని పేర్కొన్నారు. సామాజిక సేవతోనే మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు.

వేములవాడ వార్త

మధుకరా.....మజాకా!

వడ్ల కుంభకోణంలో మధుకర్ కీలక పాత్ర?

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడలోని మధుకర్ ఇంటిపై ధర్నాకు దిగిన కాంగ్రెస్ నాయకులు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోళ్ల వ్యవహారంలో వెలుగుచూసిన అక్రమాల కేసులో మధుకర్ కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు నిరసన చేపట్టారు. రైతుల నుంచి సేకరించిన వడ్ల కొనుగోళ్ల, వాటికి సంబంధించిన లావాదేవీల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ఈ కేసులో మధుకర్‌ను నిందితుడిగా పేర్కొని రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. దీంతో అసలు కుంభకోణం వెనుక ఎవరెవరి పాత్ర ఉంది..? రైతుల నుంచి సేకరించిన ధాన్యం, నగదు లావాదేవీలు ఎలా జరిగాయి..? ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా..? అనే కోణాల్లో దర్యాప్తు సాగాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు.ఇప్పటికే పలువురు రైతులు మధుకర్ ఇంటి పైన నిరసనకు దిగుతూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కష్టపడి పండించిన పంటకు సంబంధించిన డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే, ఈ వ్యవహారంలో మధుకర్ పాత్రపై వచ్చిన ఆరోపణలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపడితేనే వడ్ల కుంభకోణం వెనుక అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో వకులాభరణం శ్రీనివాస్, సంగం వీరారెడ్డి, రొమాల ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీరామ వైన్స్

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:బోయిన్ పల్లి మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీరామ వైన్స్ పై ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ నడిమధ్యలో వైన్స్ నడిపించడం నిబంధనలకు విరుద్ధం అయినప్పటికీ నడిపిస్తూ వైన్స్ యజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో చాలా ప్రాంతాలలో ఊరి చివరన వైన్స్ నడిపిస్తున్న ఇక్కడ మాత్రం ఊరి మధ్యలోనే నడిపించడంతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు , వైన్స్ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో బోయిన్ పల్లి గ్రామ కార్యదర్శి నోటీసులు అందజేసిన కూడా ఏమాత్రం ఫలితం రాలేదు అని అలాగే నిర్వహిస్తున్నారని అన్నారు.తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీరామ వైన్స్ పై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్

ముత్తారం, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, మంథని డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ముత్తారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రత్యేకంగా ఉద్యమకారుల గురుకుల పాఠశాలను ప్రారంభించాలని, నిరుద్యోగులుగా ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల పిల్లలకు ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. కేకే కమిటీ వేయడం హర్షణీయమన్నారు. కానీ కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే



తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అలాగే ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గోపగోని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, జిల్లా నాయకులు మల్లేష్, నిమ్మతి ఆశాలు, మండల నాయకులు అత్తె చంద్రమోళి, ఉద్యమకారులు కలవేల బాలమల్లు, మల్యాల రాజయ్య, బిక్కినేని సుధాకర్ రావు, శేరు స్వామి, తీర్థాల కొమురెల్లి తదితరులున్నారు.

అభివృద్ధిలో పట్టణ ప్రజల సహకారానికి కృతజ్ఞతలు

మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో సోమవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , పాలకవర్గ సభ్యుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ,మంథనిని ఆదర్శ (మోడల్) పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.బ్రిడ్జి సమీపం నుంచి బస్ డిపో వరకు, అలాగే బస్ డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల రాకపోకలకు అనుకూలంగా 90



అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనుల విజయవంతమైన అమలుకు స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ ఇదే విధంగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, నాయకులు జంబోజు సమ్మయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన వేతనాన్ని పేదలకు పంచిన కౌన్సిలర్

మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి

మంథని ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నుండి వచ్చే తన వేతనాన్ని వాడు పరిధిలోని పేదలకు పంచుతాను చెప్పిన 6వార్డు కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి మాట ఇచ్చిన ప్రకారం తమ వేతనాన్ని వార్డు ప్రజలకు పంపిణీ చేశారు. సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు కౌన్సిలర్ పోతరవేనా శ్రీలత క్రాంతి తనకు ప్రభుత్వం నుండి వచ్చిన 2 నెలల వేతనంతో పేద కుటుంబాలకు పంపిణీ చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా బోయిన్‌పేటకు చెందిన నాలుగు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత మరచిపోయే నాయకులు ఉన్న ఈ రోజుల్లో, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రజాప్రతినిధి బాధ్యత అనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ తెలిపారు. రాజకీయ పార్టీల మద్దతు లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిచిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల కౌన్సిలర్ వేతనాన్ని ప్రజలకే వినియోగిస్తానని ప్రకటించగా,అందులో భాగంగా రెండు నెలల వేతనంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అయన తెలిపారు. పేద కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బియ్యం కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువులను అందజేసి వారికి అండగా నిలిచారు. ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్వంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు..ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోనని, బోయిన్‌పేట అభివృద్ధి, వార్డు ప్రజల సంక్షేమం, పేదల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.నీతి, నిజాయితీ, నిస్వార్థంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రజల సహకారం, విశ్వాసంతోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బోయిన్‌పేటను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మంథని వార్త



రేపు మహాలక్ష్మి ఆలయంలో

శాకంబరీ ఉత్సవం

మంథని ప్రభాతవార్త:



స్థానిక శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి (గురు పౌర్ణమిని)ని పురస్కరించుకొని అమ్మవారికి శాకాంబరీ మహోత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం 4 గంటలకు అభిషేకము, 6 గంటలకు అర్చన కార్యక్ర మాలను పూర్తి చేస్తామ న్నారు. అనంతరం వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని ప్రత్యేక అలంకరించి ఉదయం 9:30 నుంచి శాకంబరీగా భక్తులకు దర్శనంతో పాటు శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం జరుగుతుందన్నారు. భక్తుల ద్వారా నిర్వహించే ఈకార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

-శాకంబరీ దేవి ఆవిర్భావం..

శ్రీదేవీ భాగవతం సప్తమస్కంధం ప్రకారం.. పూర్వం హిరణ్యాక్షుని వంశంలో దుర్గముడనే వాడొకడు పుట్టాడు. వాడు పరమ రాక్షసుడు. అతనికి ఒక దురాలోచన వచ్చింది. అది వేదాలను అపహరిస్తే వాటి బలంతో బ్రతుకుతున్న దేవతలు నశిస్తారు అని. వెంటనే హిమాలయా పర్వతాలకు వెళ్ళి వెయ్యి సంవత్సరాలు ఉగ్ర తపస్సు చేశాడు. బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకుమ్మన్నాడు. వెంటనే దుర్గముడు బ్రాహ్మణుల దగ్గర ఉన్న వేదములు, వేద మంత్రములు తనకు కావాలని, దేవతలకు అపజయం కలగాలని కోరుకున్నాడు. సరే అన్నాడు బ్రహ్మ. వేదాధ్యయనము, జపహోమాదులు వదలి వేశారు బ్రాహ్మణులు. హోమాదులు మానివెయ్యటం వలన, తమకు అందవలసిన హవిర్భాగములు అందక, దేవతలు శక్తి హీనులయ్యారు. యజ్ఞాలు, తపాలు, జపాలు లేక ప్రకృతి ధర్మం నశించింది. వానలు కురువలేదు. పంటలు పండలేదు. అనావృష్టి వలన పశుపక్ష్యాదులు, మనుష్యులు ప్రాణాలు వదిలారు. భూమి మృత కళేబరాలతో దుర్భరం అయింది. ఆ సమయంలో బ్రాహ్మణులు హిమవత్పర్వతానికి వెళ్ళి ఆ పరాశక్తిని ప్రార్థించారు. అమ్మవారు కరుణించి తొలకరి మబ్బు వంటి శరీరఛాయ, నూరు కన్నులు, కోటి సూర్యుల దివ్యతేజస్సు, లోకోత్తరమైన లావణ్యములతో ప్రత్యక్షమైంది. ఆ తల్లి చేతులలో మధుర రసభరితములైన ఫలాలు, రకరకాల భక్ష ్య భోజ్య పదార్థాలు ధరించి ఉండింది. ఆమె కండ్లు పూర్ణ కుంభాల్లాగా ఉండినాయి. ఆ కండ్ల నుంచి 9 రోజులు ఏకధారగా కారిని నీటితో ఓషధులన్నీ జీవకళతో ఒప్పినాయి. నదీనదాలు, చెరువులు జల సమృద్ధములయ్యాయి. జగత్తు చల్లబడింది. ఆమె శరీరం నుండి ఫల శాక సమూహములు, అన్న పానామృతములు ఆవిర్భవించి లోకంలోని కరువు రూపుమాపబడింది. కనుక ఆమె శాకంభరి అని కీర్తింపబడింది.

విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా లయన్స్ క్లబ్

సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ఆర్‌జీ త్రీ జిఎం సుంకరి మధుసూదన్

రామగిరి ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తూ సమాజ సేవ లో ముందుంటున్న లయన్స్ క్లబ్ సేవలు అభిందనీయమని ఆర్ జి త్రి జి యం సుంకర మధుసూదన్ అన్నారు. రామగిరి మండలంలోని నాగేపల్లి, రత్నాపూర్ గ్రామాల్లో సోమవారంలయన్స్ క్లబ్ డైరెక్టర్,ఐ న్టియుసి బ్రాంచ్ సెక్రటరీ లయన్ బెల్లం శ్రీను-జ్యోతి యాదవ్ సహకారంతో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి జిఎం మధుసూదన్ తో పాటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షురాలు డా. శరణ్య మారుతి యాదవ్ విచ్చేసి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించడం సమాజానికి చేసే గొప్ప సేవ అని పేర్కొన్నారు. విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతమవుతుందని, విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగ పెళ్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ కార్యదర్శి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం



సత్యం, పాస్ట్ ప్రెసిడెంట్లు మొల్కూరి శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్, క్లబ్ డైరెక్టర్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు, క్లబ్ చైర్ పర్సన్ కొప్పుల శ్రీపాద రావు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, ఆరెల్లి కొమురయ్య గౌడ్, నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, రామగిరి మండలం బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతుకూరి అవినాష్ ,నాగేపల్లి ఉప సర్పంచ్ సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ ప్రవీణ్ కుమార్, గొల్లపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న మహిళా సంఘ భవన నిర్మాణానికి ఎన్నారై భోజేందర్ రెడ్డి హామీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని శంకర్రావుపేట గ్రామంలో నిధుల కొరత కారణంగా గతంలో ప్రారంభించిన మహిళా సంఘ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ విషయాన్ని గ్రామ ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి సేవా దృక్పథం కలిగిన ఎన్నారై ఎడమల భోజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు.అసంపూర్తిగా ఉన్న మహిళా సంఘ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తానని భోజేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉపసర్పంచ్ తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని కూడా ఆయన సూచించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మహిళా సం ఘాల ప్రతినిధులు మాట్లా డుతూ, తమకు ఎంతో ఉపయోగపడే మహిళా సంఘ భవన నిర్మాణానికి పెద్ద మన సుతో ముందుకు వచ్చిన ఎన్నారై ఎడమల భోజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజా సేవకు ఆయన అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని కొనియాడారు.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన బూరుగు లక్షి ్మకి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష ్మణ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయో జనాలు అందేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ కొలగని మల్లయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సట్ట ఎల్లయ్య, వార్డు సభ్యులు కంకణాల వెంకయ్య, గోస్కుల మొగిలి, రాచర్ల కిష్టయ్య, రాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆర్ఐ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గోవిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం మండల రెవెన్యూ పరిశీలకులు (ఆర్ఐ) జీవన్ ఆకస్మికంగా పర్యటించి మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత, వడ్డింపు విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల వంటగది, ఆహార పదార్థాల నిల్వ, తాగునీటి సౌకర్యం, భోజనశాల, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా అన్ని ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాక స్వామి, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) చైర్పర్సన్ కే. స్వప్న, ప్రధానోపాధ్యాయులు ఆర్. యుగంధర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు మండలంలోని రాపల్లి గ్రామం లో ఇటీవల అనారోగ్యం ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన గంగుల రాజవీరు, రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి గౌతమి, గజ్జల దుబ్బయ్య ఇటీవల అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోల్పోయిన కల్లేపల్లి గౌతమి పిల్లలకు, గజ్జల దుబ్బయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం శ్రీరాములపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వర్ష గంగమల్లు, యాదరవెల్లి కొమురయ్య, గడ్డం మహేష్, కాకరి సత్తవ్వ, కంచర్ల పద్మ, గాజుల శ్రీనివాస్, గాజెంగి భూమయ్య, ఐతరవేణి గంగ పోషయ్యలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, సర్పంచులు సల్లూరి శోభన్ గౌడ్, గోలి గంగారెడ్డి, నవ్వ అంజయ్య, ఫ్యాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి,అలిశెట్టి రవీందర్,బలభక్తుల కిషన్,నల్ల శ్యామ్, మారంపెల్లి బాబు, మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు కాన్పెల్లి హనుమన్లు, పొలాస గంగాధర్, కోమల్ల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రవచన కార్యక్రమం ప్రారంభం



ధర్మపురి,ప్రభాతవార్త

వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ, లోక కళ్యాణార్థం ధర్మపురి శ్రీ లక్షి ్మనరసింహస్వామి దేవాలయం ఆవరణలోని ఈ శేషప్ప కలవేదికపై సోమవారం ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మపురి క్షేత్రానికి చెందిన పౌరాణికులు కొరిడె విశ్వనాథ శర్మచే ప్రారంభించిన ఇట్టి ప్రవచన కార్యక్రమం ఆగస్ట్ 2 వరకు కొనసాగుతుందని ఆలయ ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మహాభారతంలోని విరాటపర్వం కు సంబంధించి ఇట్టి ప్రవచన కార్యక్రమం ఉంటుందని, ప్రతిరోజు సాయంత్రం 4 గం.నుండి 6 గం.వరకు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఈఓ కోరారు.

బాధిత కుటుంబానికి అండగా ఆర్జీపీ సేవా సమితి

సామాజిక మాధ్యమం ద్వారా స్పందించిన దాతలు

– రూ.57 వేల ఆర్థిక సహాయం అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త: మండలంలోని గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ పెద్ద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆర్జీపీ సేవా సమితి సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. రాఘవపట్నం, గంగాదేవిపల్లి గ్రామాల సామాజిక మాధ్యమాల వేదికగా బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని ప్రజలకు తెలియజేయగా, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు దాతృత్వంతో స్పందించి తమకు తోచిన విధంగా విరాళాలు అందించారు.దాతల సహకారంతో సేకరించిన రూ.57 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం ఆర్జీపీ సేవా సమితి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జీపీ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా చేయూతనందించాలని, అవసరమైన సమయంలో అందించే సహాయమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవపట్నం, గంగాదేవిపల్లి గ్రామాల సర్పంచ్లు కాసారపు భవాని-అరవింద్ గౌడ్, కొలకాని జలంధర్, ఉపసర్పంచ్ ఓరుగంటి మణిసాయి, మాజీ ఉపసర్పంచ్లు వోడ్నాల అంజయ్య, కాసాని చంద్రశేఖర్, ఆర్జీపీ సేవా సమితి అడ్మిన్ కాళ్ల రమేష్, తడవేణి రమేష్, బోయపోతు అంజయ్య, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త



భూగర్భ జలాల పరిరక్షణకు ఫామ్పాండ్ నిర్మాణం

పెగడపల్లి , ప్రభాతవార్త:



పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని భూగర్భ జలాల పరిరక్షణ లక్ష్యంతో ఇంకుడు గుంత నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ధనియాల రజిత సురేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, ఏపీఓ అనిల్, ఏపీఎం రవి వర్మ, పంచాయతీ సెక్రటరీ కిరణ్, టీఏ రాజేశం, వార్డు సభ్యులు సంకిటి లావణ్య, గర్వంద కనుకయ్య, ఎఫ్ఏ నర్సయ్య, సీసీ, వీఓఏ, ఆశా కార్యకర్తలు, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయించకూడదు

ధర్మపురి,ప్రభాతవార్త



ప్రస్తుతం డీఏపీ ఎరువులకు అధిక డిమాండ్ ఉన్నందున, ఎమ్మార్పీ ధరల ప్రకారమే విక్రయించాలని, ఎట్టి పరిస్థితిలో అధిక ధరలకు విక్రయించకూడదని మండల వ్యవసాయ అధికారి రాజ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలోని వివిధ ఎరువుల దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ వివరాలను తనిఖీ చేసి, అవి ఎక్కడినుండి వచ్చాయో పరిశీలించారు. మండలానికి సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని ఎరువుల దుకాణదారులకు సూచించారు. అలాగే వాటి ధరలకు సంబంధించి బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు మరమ్మతులతో వాహనదారులకు ఊరట

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామ పరిధిలో కాళేశ్వరం లింక్-2 ప్రాజెక్టు పైప్లైన్ పనుల కోసం తవ్విన ఆర్అండ్బీ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారిపై మట్టి పోయించి మరమ్మతులు చేయించారు. దీంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయని గ్రామస్థులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

వరి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వరి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సంబంధిత అధికారులతో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, ఫార్మ్ పాండ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో వరి సాగును ప్రోత్సహించకుండా కందులు, పెసలు, మినుములు, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. పొలాలను బీడుగా ఉంచకుండా అందుబాటులో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా రైతులు ఆదాయం పొందడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాబోయే



10 రోజులను ప్రత్యేక కార్యాచరణగా తీసుకొని గ్రామాల వారీగా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని, ప్రతిరోజూ ఎంతమంది రైతులు పంట మార్పిడికి ముందుకొచ్చారో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల మార్పిడి ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఒంటరి మహిళా రైతులు, చిన్న, సన్నకారు రైతులకు ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా యంత్రాంగం ద్వారా అదనపు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ ఖరీఫ్‌లో 2.91 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని, రైతులు భూములను సాగు చేయకుండా ఖాళీగా ఉంచితే రైతు భరోసా వంటి ప్రభుత్వ ప్రయోజనాలను కోల్పోయే అవకాశం ఉందని పేర్కొంటూ ప్రతి ఎకరా సాగులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ జలాల మట్టాలను పెంపొందించేందుకు ఫార్మ్ పాండ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, చెల్లింపులను 15 రోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా పెద్ద రైతులు, ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు నిర్మించుకునేలా ప్రత్యేకంగా ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌ఓబి పనులు మరింత స్పీడప్ చేయండి

-పనుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు- ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణం పూర్తి చేయాలి-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్- చొప్పదండి ప్రధాన రహదారిపై తీగల గుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఓబి నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి, ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు నాలుగు వైపులా నిర్మించాల్సిన సర్వీస్ రోడ్లు, భూసేకరణ ప్రక్రియ, డ్రైనేజీ, ఇతర అనుబంధ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, పనుల నాణ్యతలో రాజీ పడొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని, నిర్మాణ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వాటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన రెవెన్యూ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.ఆర్ఓబి పూర్తయితే కరీంనగర్-చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఏర్పడే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్మాణ పనుల అమలులో ఎదురయ్యే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించిన కలెక్టర్, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, డీఈ కిరణ్, ఏఈ మధు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రికి మోక్షం

కేంద్ర మంత్రిని కలిసిన వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ

రూ.150 కోట్ల పెండింగ్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని వినతి



గోదావరిఖని, ప్రభాత వార్త:

రామగుండం ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి మరోసారి కదలిక వచ్చింది. పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వెంటనే పునరుద్ధరించి నిర్మాణ పనులు ప్రారంభించాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

టెండర్ దశలో నిలిచిన ప్రాజెక్టు

రామగుండం ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి గతంలో సుమారు రూ.150 కోట్లతో ఆమోదం లభించిందని ఎంపీ వంశీకృష్ణ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు టెండర్ ప్రక్రియ వరకు పూర్తయినప్పటికీ, అనంతరం పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయని వివరించారు. ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ఆస్పత్రి నిర్మాణాన్ని తిరిగి పట్టాలెక్కించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికుల వైద్య అవసరాలకు కీలక ప్రాజెక్టు

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వేలాది మంది సింగరేణి కార్మికులు, ఈఎస్ఐ లబ్ధిదారులు ఉన్నారని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం మెరుగైన వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. రామగుండంలోనే మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే కార్మికులు, వారి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి సానుకూల స్పందన

వినతిపై కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ సానుకూలంగా స్పందించి, రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రి ప్రాజెక్టు అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.రామగుండం ప్రజలు, సింగరేణి కార్మికుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు తన ప్రయత్నాలు కొనసాగిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర స్థాయిలో నిరంతరం సంప్రదింపులు జరిపి ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

నాలుగేళ్లుగా తాత్కాలిక మరమ్మతులే..

శాశ్వత వంతెన ఎప్పుడూ?

పెగడపల్లి , ప్రభాతవార్త:



మండలంలోని మద్దులపల్లి గ్రామం నుండి వ్యవసాయ భూములకు, వైకుంఠధామని వెళ్లే వంతెన నాలుగేళ్ల క్రితం వర్షాల కారణంగా కొట్టుకుపోయింది. అప్పటి నుంచి మట్టి పోసి పైపులు వేసి తాత్కాలిక మరమ్మతులతోనే రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొనడంతో గ్రామస్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ వంతెన పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. దీంతో గ్రామస్థుల్లో అసంతృప్తి నెలకొంది.ఈ దారి గ్రామంలోని వైకుంఠధామానికి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో పాటు, వందల ఎకరాల వ్యవసాయ భూములకు రైతులు వెళ్లేందుకు కీలక రహదారిగా ఉపయోగపడుతోంది. వర్షాల సమయంలో వంతెన దెబ్బతినడంతో రైతులు పొలాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా అంత్యక్రియల కోసం వైకుంఠధామానికి వెళ్లాల్సిన సమయంలో కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక మరమ్మతులతో కాలయాపన చేయకుండా, మంజూరైన నిధులతో వెంటనే శాశ్వత వంతెన నిర్మాణ పనులు ప్రారంభించేలా సంబంధిత అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.


యూరియా ఏదయా..!

ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న యూరియా మాయం

ఎవరికి అమ్ముకున్నరంటూ రైతుల అగ్రహం

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సోసైటీ అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రభుత్వం యాప్‌లో బుక్ చేసుకుంటేనే యూరియా ఇస్తామని చెప్పి రైతులను నట్టేటా ముంచుతుంది. ఫోన్‌లో చూపించిన యూరియా షాప్‌కు వెళ్లేసరికి మాయమవుతుంది. అధికారుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం కాగా తమకు ఏమితేలయదంటూ వ్యవహరించడంతో రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కొమ్మిటి తిరుపతిరెడ్డితో పాటు పలువురు రైతులు తమ స్మార్ట్!! ఫోన్‌లోని యూరియా యాప్‌లో బుక్ చేసుకోగా, కొలనూర్ సింగిల్ విండో సొసైటీలో బస్తాలు ఉన్నట్లు చూపించింది. దీంతో సదరు రైతులు యాప్‌లో యూరియా బస్తాలను బుక్ చేసుకోగా టోకెన్ నెంబర్ వచ్చింది. వెంటనే రైతులు సొసైటీ వద్దకు వెళ్లి టోకెన్ చూపించగా మీరు బుక్ చేసుకున్న యూరియా లేదని వెనక్కి పంపించారని రైతులు వాపోయారు. తమ పట్టా పాస్‌బుక్‌పై బుక్ చేసుకున్న యూరియా ఇతరులకు ఎలా ఇచ్చారని అధికారుల రైతులు నిలదీయగా మాకెం తెలువదంటూ నిరక్ష్య సమాధానం చెపుతున్నారని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం తమ పేరు మీద యూరియా బస్తాలు తీసుకున్నట్లుగా చూపిస్తుందని, ఇలాగైతే పోలానికి బస్తాలు ఎలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పేరు మీద బుక్ చేసుకున్న యూరియా అధికారులు ఇతరులకు అక్రమంగా అమ్మినరా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదంతా సంబంధిత వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడమే ప్రధాన కారణామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా యూరియా బస్తాలు అందించి తమ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

6 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణానికి చెందిన మామిడాల కిషోర్ కుమార్ జీర్ణ వ్యవస్థ సంబంధిత సమస్య తో బాధపడుతూ చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ గారు కిషోర్ అనారోగ్యం విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మామిడాల కిషోర్ కు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం 6 లక్షల రూపాయల విలువ గల ఎల్ ఓ సి నీ కిషోర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజగోపాల్,కౌన్సిలర్ ఆయుబ్, సుమేర్ ,ప్రవీణ్ రావు,ఆకుల మల్లేశం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూరిగుడిసెల్లో నివసిస్తున్న వారి వివరాలు పక్కాగా సేకరించండి....

అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీడం గంగారాం, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల వివరాలను గ్రామాల వారీగా పకడ్బందీగా సేకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను ఎంపీడీవోల సమన్వయంతో పూర్తి చేయాలని, గృహ నిర్మాణ శాఖ, జిల్లా పరిషత్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని, వివిధ దశల్లో ఉన్న పనులను నిరంతరం పర్యవేక్షి స్తూ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లను రద్దు చేయాలని కోరుతున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేకంగా సేకరించాలని, అలాగే సాంకేతిక సమస్యల కారణంగా ఎల్3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పరిశీలించి ఎల్1 జాబితాలోకి మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా, మొదటి విడతలో ఇళ్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను సేకరించాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష యమని, ఆ లక్ష యసాధనలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి పథకం విజయవంతం కావడానికి కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ సత్వరమే ప్రారంభించాలి..

.అన్ని వసతులు కల్పించండి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కరీంనగర్ స్టడీ సర్కిల్ లో వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం నిర్వహించే బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ తరగతులను సత్వరమే ప్రారంభించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బేసిక్ ఫౌండేషన్ కోర్సు నిర్వహణ, అధ్యాపకుల నియామకం, విద్యార్థులకు వసతుల కల్పన తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, సాంఘిక సంక్షేమ శాఖ డివ్యూటీ డైరెక్టర్ భాగ్యలక్ష్మి , జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి తిరుపతిరావు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి జాప్యం లేకుండా బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ తరగతులను ప్రారంభించి, వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలని సూచించారు. కోచింగ్ నిర్వహణకు అవసరమైన 21 మంది ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, గతంలో ఎంపిక చేసిన అభ్యర్థులను మరోసారి డెమోకు పిలిపించి ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక చేపట్టాలని ఆదేశించారు.దాదాపు 100 మంది విద్యార్థులకు జూలై నుంచి నవంబర్-డిసెంబర్ వరకు బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ అందించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. శిక్షణ పొందే విద్యార్థులకు భోజనం, హాస్టల్ వసతి, తాగునీరు, అధ్యయనానికి అనువైన వాతావరణంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా కోచింగ్ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని ఆదేశించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కరీంనగర్ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహించే ఈ బేసిక్ ఫౌండేషన్ కోర్సు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



సుడా చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలి...

కరీంనగర్ టౌన్ , ప్రభాతవార్త

:శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ(సుడా) అధ్యక్ష పదవిని ఈసారి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎస్సీ మాదిగలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పదవిని వెలమ సామాజిక వర్గానికి కేటాయిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజిక సమీకరణల దృష్ట్యా ఈసారి సుడా చైర్మన్ పదవిని మాదిగలకు కట్టబెట్టాలని వారు డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం మాజీ కన్వీనర్ కనకం విద్యాసాగర్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోస్కి శంకర్ లు పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ ఈసారి అనాధిగా పార్టీ వెంటే ఉంటున్న మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో మాదిగ సామాజిక వర్గం గణనీయంగా ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో రాజకీయ అధికారం, నామినేటెడ్ పదవులు, పాలన అవకాశాలు దక్కకపోవడం శోచనీయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 60 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తూ, జనాభా ప్రాతిపదికన వారికి రాజకీయ, పాలన పదవులు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో మాదిగ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యత దక్కలేదని వారన్నారు. కరీంనగర్ శాసనసభ నియోజకవర్గంలోనూ 57 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గ ఓటర్లు ఉన్నందున, వారందరూ అనాదిగా కాంగ్రెస్ పార్టీ వెంటే నడుస్తున్నందున శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవిని ఆ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ కు కేటాయించాలని వారు కోరారు.



ఆర్ఓబీ నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త

కరీంనగర్ సమీపంలోని తీగలగుట్ట ఆర్ఓబీ నిర్మాణ పనులను వేగవంతం చేసేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టి సాధించినట్లు ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. కరీంనగర్ చొప్పదండి మార్గంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందిని తొలగించేందుకు పనులను సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రాతో పాటు ఆర్ అండ్ బీ, రైల్వే అధికారులను కోరినట్లు తెలిపారు. సేతు బంధు పథకం కింద కేంద్రం రూ.154 కోట్లు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరగాల్సిన భూసేకరణలో ఆలస్యం జరిగిందనీ ఆరోపించారు. వర్షాకాలంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరడంతో, సోమవారమే కలెక్టర్ చిత్ర మిశ్రా ఆర్ఓబీ ప్రాంతాన్ని సందర్శించి నిర్మాణ పురోగతిని పరిశీలించారనీ పేర్కొన్నారు.

ఈ నెల 30న వెంకన్న స్వామి హుండీ లెక్కింపు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురు మామిడి మండలంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈ నెల 30వ తేదీ గురువారం రోజున ఉదయం 10:30గంటలకు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్య నిర్వహణాధికారి సోమవారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు. భక్తులు, గ్రామస్థులు ఇట్టి హుండీ లెక్కింపు లో పాల్గొనాలని ఆలయ సిబ్బంది కోరుతున్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి.. సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్

మానకొండూరు, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మద్దికుంట గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిం క్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షి ంచాలని సూచించారు. అనంతరం ప్రజలకు మొక్కలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిల్ల శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నేడు ఎమ్మెల్యేచే కల్యాణలక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ.....తహశీల్దార్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము లో నీ పలు గ్రామాల్లో ని కళ్యాణ లక్ష్మీ , షాదిముభారాక్ లబ్ధిదారులకు నేడు వీణవంక మండల కేంద్రంలోనీ మండల పరిషత్ సమావేశమందిరంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు సోమవారం మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు.దీనికి మంజూరైన లబ్ధి దారులు హాజరై చెక్కులను స్వీకరించగలరు.

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి..

ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంజీవరెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ సమయంలో కుటుంబాలను, ప్రాణాలను లెక్కచేయకుండా, రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏళ్ల తరబడి ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ డాక్టర్ బీమ శ్రీనివాస్ ఆధేశాల మేరకు సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల గుర్తింపు కేకే కమిటీ తెలంగాణ అమరజ్యోతి వేదికగా జూలై 8 నుండి 22వ తేది వరకు తెలంగాణ విద్యార్థి కాకతీయ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగుల జెఏసి, ఉద్యమకారులతో నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ నెల 20న జరిగిన యూటిఎఫ్ కమిటీ సమావేశంలో ఉద్యమకారులను గుర్తించి, వాటికి ఐడి కార్డులు, హెల్త్‌కార్డులు, 250 గజాల నివేశస్థలం అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మాణం చేసినట్లు సంజీవరెడ్డి వెల్లడించారు. జార్ఖండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను ఏవిధంగానైతే గుర్తించిందో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా ఉద్యమకారులను గుర్తించి జైలు పాలైన వారిని ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అన్ని విధాల ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. మరో వారం రోజుల్లో టియూఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వినతి పత్రం ద్వారా అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలవబోతున్నామని సంజీవరెడ్డి సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆరే రమేష్ రెడ్డి, ఉద్యమకారులు రచ్చ గణేష్, మాజీ సర్పంచ్ మద్దూరి శంకరయ్య, పాతకాల ఓదెలు, కంకణాల సమ్మిరెడ్డి, కనుమల్ల రాజేందర్, మహంకాలి రమలతో పాటు అనేక మంది పాల్గొన్నారు.



ప్రమాదకరంగా పొంచి ఉన్న వ్యవసాయ బావి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల ఫిర్యాదు..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని కేల్లెడు గ్రామం నుండి కొండపల్కల గ్రామానికి వెళ్లే రహదారి పక్కనే వ్యవసాయ భావి ప్రమాదకరంగా పొంచి ఉందని, వ్యవసాయ బావిని తొలగించాలని సోమవారం జిల్లా ప్రజావాణి లో కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేపట్టారు. గ్రామస్తులు తెలిపిన వివరాల



ప్రకారం.. కేల్లెడు గ్రామం నుండి కొండపల్కల గ్రామానికి నిత్యం ఈ రహదారి వెంట ప్రవేట్ పాఠశాలల బస్సులు, ద్విచక్ర వాహనాలు, పలు వాహనాలు నిత్యం రాకపోకలు కొనసాగుతాయి. రహదారి పక్కనే వ్యవ సాయ భావి ప్రమాదకరంగా పొంచి ఉండడంతో బస్సులో స్కూలుకు పిల్లలు వెళ్తుంటే ఆ భావి దాటేంతవరకు పిల్లల తల్లిదండ్రులు భయభ్రా ంతులకు గురవుతున్నారు. రహదారి ప్రక్కనే భావి ప్రమాదంగా పొంచి ఉందని సంబంధిత అధికారులకు పలుమార్లు తెలిపిన పట్టించుకో వడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. బావి వద్ద పెను ప్రమాదం చోటు చేసుకోక ముందే ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భూగర్భ జలాల పెంపుకు కృషి చేయాలి -- డిఆర్డీఓ గీత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

వర్షాభావ పరిస్థితుల మూలంగా రాబోయే కాలంలో నీటికి విపత్కర పరిస్థితులు వస్తాయని, దాని కోసం భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్డీఓ గీతా అన్నారు. సోమవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, ఐహెచ్ హెచ్ఎల్ మంజూరి, జలసిరి, వన మహోత్సవం, గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు, వివో బిల్డింగులు, ఎస్.బి.ఎం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ అంశాలపై అధికారులతో సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే కాలంలో వర్షాలు పడక నీటికి ఇబ్బందులు వస్తాయన్నారు. వీటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్ల ముందు ఇంకుడు గుంతలు, చేల గుంట నీటి గుంటలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్క వర్షపు నీటిని భూమిలోకి ఇంకే విధంగా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎమ్.పి.ఓ ఎమ్ రాజేందర్, ఎపిఎమ్ ఎం. లత, ఎపిఓ జి. స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతి కార్యదర్శులు, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు, ఈజీఎస్ సిబ్బంది, ఐకెపి సీసీ లు, వివోఏలు పాల్గొన్నారు.

కామేపల్లి రైతు వేదికలో విత్తన మేళా రైతులకు వర్షాభావ పరిస్థితులపై అవగాహన

కామేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:

కామేపల్లి రైతు వేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, సర్పంచ్ అజ్మీర బుల్లి, ఎంపీడీవో ధరావత్ సోమలాల్, ఎంపీఓ వి వి ఎస్ శాస్త్రి పాల్గొని రైతులకు వర్షాభావ పరిస్థితులను వివరించారు.ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు.ఆరుతడి పంటలు అధిక దిగుబడులకు సోపా నాలు అన్నారు.52 కిలోల పెసర విత్తనాలు రకము ఎం జి జి 385, 52 కిలోల మి నప విత్తనాలు పియూ 31 రకం, నువ్వులు ,ఆముదం విత్తనాలు రైతులకు కొ నుగోలు కోసం అందుబాటులో ఉన్నాయ ని తెలిపారు.ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.మంగళవారం రైతు వేదికలో నిర్వహించనున్న రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ 100 ఎపిసోడ్ కు హాజరై రైతు నేస్తం, విత్తన మేళా కార్యక్రమాలను హాజరై విజయవంతం చేయాలని ఏవో తారా దేవి కోరారు.

ప్రైవేటు వైద్య సంస్థలపై కొరడా... నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

-- హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ డివిజన్ పరిధిలో నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హుజురాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని పలు ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లలోని రికార్డులను పరిశీలించి, యాజమాన్యాలకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ..



ప్రైవేట్ ఆస్పత్రులు, డయా గ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు ముందుగా ప్రభుత్వం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. కొత్తగా వైద్య సంస్థలను, ల్యాబ్‌లను ఏర్పాటు చేసేవారు విధిగా ముందుగా తాత్కాలిక రిజిస్ట్రేషన్ పొందాలని సూచించారు. గడువు ముగిసిన వారు రెన్యువల్ కోసం గానీ, లేదా పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. డీఆర్ఏ నుండి అధికారిక అనుమతులు పొందిన తర్వాత, ఆ పత్రాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా తమ సంస్థల్లో విధిగా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఎలాంటి వైద్య సేవలు అందించరాదని పునరుద్ఘాటించారు. నిపుణులైన రేడియాలజిస్ట్, పాథాలజిస్ట్ లేకుండా స్కానింగ్, డయాగ్నోస్టిక్ సెంటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించరాదని డాక్టర్ ప్రభుదాస్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వారితో పరీక్షలు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో అక్రమ అబార్షన్లకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం తీవ్రమైన నేరమని, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థల లైసెన్సులు తక్షణమే రద్దు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా సేవా దృక్పథంతో నిబంధనల ప్రకారం నడపాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తో పాటు పలువురు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమసమాజం

నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నూతన కమిటీలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, గ్రామ, మండల, నూతన కమిటీల నిర్మాణాలపై నాయకత్వం శ్రమించాలని ఎంఎస్పీ, జగిత్యాల జిల్లా ఇన్చార్జి, రేణిగుంట్ల సాగర్ మాదిగ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి దగ్గర ఉన్న మాదిగ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ముఖ్య కార్యకర్తల ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి రేణికుంట్ల సాగర్ మాదిగ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాకు ఇంచార్జిగా, ముఖ్య అతిథిగా రేణికుంట్ల సాగర్ మాదిగ రావడం జరిగింది. ఈ సందర్భంగా రేణికుంట్ల సాగర్ మాదిగ మాట్లాడుతూ "మాదిగ జాతి త్యాగానికి రూపమని, వివరించారు. "పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ లాంటి నాయకుడు బలంగా మన జాతికి అండగా ఉండడం జరిగిందని అన్నారు. మందకృష్ణ మాదిగ ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయాన్ని తుచ తప్పకుండా పాటించాలని కోరారు. భవిష్యత్తులో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలుగు రాష్ట్రాలలో నిర్ణయాత్మక పాత్ర వహించబోతుందని కాబట్టి మాదిగలను రాజకీయ శక్తిగా మార్చుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియ తెలియ జేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, దూమల గంగారం, చెట్టు పెళ్లి లక్ష్మణ్, బెజ్జంకి సతీష్, బోనగిరి కిషన్, బొల్లె అనిల్, సంగేపు ముత్తు, పోడేటి సునీల్, నక్క సతీష్, చెన్న కుమారస్వామి, చెవులమద్ది రమేష్, నారపాక ప్రభాకర్, బండారి నరేష్, నారపాక అనిల్ చిర లక్ష్మణ్, గంగాధర మధుసూదన్, ముక్కినపల్లి సతీష్, బదనపల్లి గంగాధర్, బద్దెనపల్లి సురేష్, సుంకే దుర్గాప్రసాద్, గుడిసెల రాజేష్, మారేడుపల్లి విజయ్, కొత్తూరు బాబన్న, దికొండ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ నిధులు పకడ్బందీగా పక్కదారి

నష్టపరిహారం నిధులను పంచాయతీ ఖాతాకు జమ చేయాలని

ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు.

.ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు, యువ న్యాయవాది కనకం నరేష్

మానకొండూరు, ప్రభాతవార్త

:జాతీయ రహదారి ఎన్ హెచ్563 లో భాగంగా గట్టుదుద్దెనపల్లి గ్రామపంచాయతీ ప్రజల త్రాగునీరుకై వేయించిన బోర్ వెల్ సంబంధిత నష్టపరిహారం ఉద్దేశపూర్వకంగానే ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలో జమ చేసిన సంఘటనపై పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి సర్వే చేసిన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు, యువ న్యాయవాది కనకం నరేష్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. మార్చి 4న,2016లో గ్రామపంచాయతీ తీర్మానం మేరకు గ్రామ ప్రజల త్రాగునీటి అవసరాలకై సర్వే నంబర్ 298లో బోరు వేయడం జరిగిందన్నారు. కానీ జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో ఎఫెక్ట్ కాబడిన బోర్ వెల్ నిధులు లక్ష ముప్పై వేల రూపాయలు నాడు సర్వే చేసిన ఆర్ఐ సంబంధిత రేవేన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగానే ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారని, గ్రామపంచాయతీ త్రాగునీటికై వేయించిన బోర్ వెల్



సంబంధిత నష్టపరిహారం ఉద్దేశపూర్వకంగానే ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలో జమ చేసిన సంఘటనపై పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ ఖాతాకు నిధులు రాబట్టడంలో పారదర్శకత జవాబుదారితనం పూర్తిగా లోపించాయని ఫిర్యాదుదారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలోని లోపాల కారణంగా ప్రజాధనాన్ని కాపాడేందుకు తాను ఫిర్యాదు చేస్తున్నానని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిధులు గ్రామాల అభివృద్ధికి ఎంతో కీలకమైనవని దీనిపై ప్రజల్లో పూర్తి నమ్మకం కలిగించేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు ఉద్దేశపూర్వకంగానే ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలో ప్రభుత్వ నిధులను ల్యాండ్ అక్విజేషన్లో ఉద్దేశపూర్వకంగా జమ చేసి ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన నాటి ఆర్ఐ సంబంధిత రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని,అదే విధంగా సంబంధిత నిధులను రికవరీ చేసి గ్రామపంచాయతీ ఖాతాకు జమ చేయాలని కనకం నరేష్ డిమాండ్ చేశారు.

శుభ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

పీసీపీఎన్‌డీటీ జిల్లా సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష

సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గర్భంలోని శిశువు లింగాన్ని స్కానింగ్ ద్వారా వెల్లడించడం తీవ్రమైన చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రీకన్సెప్షన్ అండ్ ప్రీనేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పీసీపీఎన్‌డీటీ) జిల్లా సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, లింగ నిర్ధారణ చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి చేది లేదని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట ఉల్లంఘనలకు తావులేకుండా చూడాలని ఆదేశించారు.జిల్లాలో సహజ ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. చట్టం అమలులో భాగంగా ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్‌ఫారం వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల కొత్త నమోదులు, లైసెన్స్ పునరుద్ధరణలు నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లోనే జరగాలని తెలిపారు. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి గర్భిణుల సంక్షేమం, తల్లిశిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర, ప్రోగ్రామ్ అధికారి లక్షీ మ్ భవాని, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు, సంబంధిత ఎస్ఐ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



టీజీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన డా. చెవులమద్ది హరీష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన డా. చెవులమద్ది హరీష్ తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ లో శాస్త్రీయ అధికారిగా ఎంపికై సోమవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది నర్సయ్య, రామవ్వ దంపతుల కుమారుడైన హరీష్ సాధారణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో జన్మించినప్పటికీ తన కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగారు. తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, గత ఏడాది ఆగస్టులో జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు.తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో భాగంగా మార్చి 5న వెలువడిన ఫలితాల్లో ప్రతిభ కనబరిచి తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో శాస్త్రీయ అధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం డీజీపీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం ఆయన కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా డా. హరీష్ మాట్లాడుతూ, తన విజయానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహం, సహకారమే కారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఫోరెన్సిక్ ల్యాబ్ లో శాస్త్రీయ అధికారిగా ఎంపికవడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. పేద కుటుంబం నుంచి కష్టపడి ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు.

ఎరువుల బ్లాక్ మార్కెట్‌తో మరింత దోచుకుంటున్న ప్రభుత్వం

దావ వసంత సురేష్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లాలోని రైతులు యూరియా డి ఎ పి మరియు ఇతర ఎరువులు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న సందర్భంగా ఈరోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి బి ఆర్ ఎస్ నాయకులు మరియు రైతులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ ఏడాది ఏల్నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యంగా పడటం, వర్షపాతం అస్థిరంగా ఉండటం వల్ల రైతులు ఇప్పటికే తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు వర్షం పడుతుందో, పంట ఎలా ఉంటుందో తెలియని పరిస్థితిలో రైతు ధైర్యం చేసి సాగు ప్రారంభిస్తున్నాడు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి, యూరియా, డీఏపీ ఎరువులు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు అందకుండా, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించడం అత్యంత దుర్మార్గం.ఒకవైపు ఏల్నినో ప్రభావంతో ప్రకృతి రైతును పరీక్షి స్తుంటే, మరోవైపు ప్రభుత్వ నిరక్ష్య్ం, బ్లాక్ మార్కెట్ మాఫియా రైతును ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. ఇది రైతుపై జరుగుతున్న ద్వంద్వ దాడి.పంటను కాపాడుకోవాలనే ఆతృతతో రైతు ఎంత ధర చెప్పినా ఎరువులు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బలహీనతను కొందరు అక్రమ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే.ఏల్నినో ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇదేనా మీ అండ...? ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు ఎందుకు అందడం లేదు?బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైంది అని ప్రశ్నించారు...?రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలి అని అన్నారు.యూరియా, డీఏపీ ఎరువులు ఎమ్మార్పీకే అందేలా కేంద్రం-రాష్ట్రం సంయుక్త పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి అని అన్నారు.ఏల్నినోతో ప్రకృతి రైతును ఇబ్బంది పెడితే, ప్రభుత్వ వైఫల్యం రైతును మరింత కష్టాల్లోకి నెడుతోంది. రైతు చెమటను దోచుకునే బ్లాక్ మార్కెట్ ముఠాలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే, రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ తేలు రాజు నాయకులు ఎల్ల రాజన్న నాడెం శంకర్ జక్కుల తిరుపతి బక్కశెట్టి అంజన్న ఆదిరెడ్డి రామకిషన్ ధర్మయ్య గంగారెడ్డి చిరంజీవి బాలే చందు మోహన్ భాస్కర్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



డి.ఏ.పీ. ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన
బిజెపి నియోజకవర్గ ఇన్చార్జిడా. బోగ శ్రావణి





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

డి.ఏ.పీ. ఎరువుల అక్రమ విక్రయాలపై కలెక్టర్ సత్యప్రసాద్ కు బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి వినతిపత్రం అందజేశారు జగిత్యాల జిల్లాలో రైతులకు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ. ఎరువులు విక్రయిస్తున్న డీలర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, డి.ఏ.పీ. ఎరువుల ఎమ్మార్పీ ధర రూ 1,350 మాత్రమే ఉన్నప్పటికీ, కొంతమంది డీలర్లు ఒక్కో బస్తాను రూ 1,950 వరకు విక్రయిస్తూ రైతుల నుండి అదనంగా రూ 600 వసూలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో ఎరువులపై రైతులకు ఉన్న అత్యవసర అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు.అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు రైతులకు అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.అలాగే, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ. ఎరువులు విక్రయిస్తున్న డీలర్లు, షాపు యజమానులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ వారి పక్షాన నిలుస్తుందని డా. బోగ శ్రావణి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శిలు ముత్యం రెడ్డి,పాత రమేష్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఇట్టేడి రాజు(శేఖర్ రెడ్డి),ఖీది మోర్చా జిల్లా అధ్యక్షులు నారపక అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మరియు జిల్లా, మండల పదాధికారులు ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మాజీ ఉప సర్పంచ్

పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామ సర్పంచ్ ప్రవీణ భర్త,మాజీ ఉప సర్పంచ్ మహేష్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయి కాలు విరగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే ఆస్పత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ఉదయం ఆస్పత్రికి వెళ్లి మహేష్‌ను పరామర్శించారు.ఆయనకు నిర్వహించిన శస్త్రచికిత్స వివరాలను,ప్రస్తుతం అందిస్తున్న వైద్య సేవలను అక్కడి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ ప్రవీణతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.మహేష్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.



పొరండ్లలో ముమ్మరంగా నివారణ చర్యలు..

11 బృందాలతో ఇంటింటి సర్వే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలో ఇద్దరు చిన్నారులు విష జ్వరాలతో మరణించిన సంఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తక్షణమే స్పందించి ప్రత్యేక వైద్య సేవలు,నివారణ కార్యక్రమాలను వేగవంతం చేసిందని డిప్యూటీ డిహెచ్ఎంఒ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ వెల్లడించారు. గత ఐదు రోజులుగా గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్‌ను నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.జ్వరాలు మరింత విస్తరించకుండా ఉండేందుకు 11 వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని,జ్వరం బారిన పడిన వారిని తక్షణమే మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని,పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలందరికీ ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి చేశామని వివరించారు.మరణించిన ఇద్దరు చిన్నారుల రక్త నమూనాలను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి,అలాగే పూణేలోని ల్యాబ్‌కు పంపించామని, అందులో మెదడువాపు వ్యాధికి సంబంధించి గాంధీ ఆసుపత్రి నుంచి నెగెటివ్ నివేదిక వచ్చిందని స్పష్టం చేశారు.పూణే ల్యాబ్ ఫలితాలు రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఎలాంటి డెంగ్యూ లక్షణాలు లేవని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు పిల్లల్లో ఇద్దరు కోలుకుని సోమవారం డిశ్చార్జ్ కాగా, మరో ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పంచాయతీ వాటర్ ట్యాంక్ నీటి సరఫరాను నిలిపివేసి, ఆ నీటి శాంపిళ్లను పరీక్షల కోసం ఐపీఎంకు పంపించామన్నారు.పరిశుభ్రత లోపిస్తే వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని, డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల లార్వాను అరికడుతున్నామని తెలిపారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ నీటిని బాగా కాచి,వడబోసి మాత్రమే తాగాలని, ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా ఉంచి వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,జ్వరంతో బాధపడుతున్న వారు సొంత వైద్యంతో పెయిన్ కిల్లర్ మాత్రలను ఎక్కువగా వాడకూడదని డిప్యూటీ డిహెచ్ఎంఒ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆషాఢ మాస గోరింటాకు కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా గోరింటాకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సకల శుభాలకు, సౌభాగ్యానికి ప్రతీకగా భావించే ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు దంపతులుగా పాల్గొని వేడుకకు ప్రత్యేక శోభ తీసుకువచ్చారు. మహిళలు ఉత్సాహంగా గోరింటాకు పెట్టుకొని ఆనందోత్సాహాల మధ్య వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాల్లో ఆషాఢ మాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. గోరింటాకు శుభానికి, సౌభాగ్యానికి ప్రతీకగా మన సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. మన పండుగలు, ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటడంతో పాటు అందరి మధ్య ఆత్మీయత, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 24 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ కి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ గారు తెలిపారు.

ఆగస్టు 1 న చలో హైదరాబాద్

తపస్ మహాధర్నా పోస్టర్ విడుదల



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటో తేదీన జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ గ్యాన్ పాఠశాలలో సోమవారం సాయంత్రం జరిగింది. పీఆర్సీ వెంటనే ప్రకటించాలనీ, ఆరు డి ఎ లను తొందరగా విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, తదితర అంశాలపై ఆగస్టు 1 తేదీన హైదరాబాద్ మహా ధర్నాకు రావాలని తెలంగాణప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య ఉపాధ్యాయులను కోరారు . ఈ కార్యక్రమంలో తపస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్, కొడిమ్యాల మండల అధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు కట్ట రామకృష్ణ ,మొగిలి రవి ,కందుకూరి నాగేశ్వర్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.



గో సమ్మన్ ఆహ్వాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కి హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గోవులు ఎన్ని ఉంటే అంత దేశం సుభిక్షంగా ఉంటుందని ఇలా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని అన్నారు. ఈ గోవులను రక్షి ంచాలని యావత్ భారతదేశం కూడా సంతకాల సేకరణలో భాగంగా వారికి దాదాపుగా 5524 పేజీలతో 2, 67064 దాదాపుగా సంతకాలు సేకరించి వారికిచ్చిన వినతిపత్రం తోపాటు సంతకాలు అన్నిటినీ స్కాన్ చేసి పెన్ డ్రైవ్ లో వేసి కలెక్టర్ కు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేముల సంతోష్, గోస్కి మధు, గాజోజు సంతోష్ కుమార్, మామిడాల రాములు, ఎదురుగట్ల పరంధాం, లక్షీ మ్మనారాయణ, నక్క నరేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

కరెంట్ షాక్‌తో వ్యక్తికి గాయాలు...

పరామర్శించి సమస్య పరిష్కరించిన దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సిరికొండ గంగరాజం ప్రమాదవశాత్తు 11 కె.వి విద్యుత్ లైన్ తాకి కరెంట్ షాక్‌కు గురై గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ బాధితుడిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో 11 కె.వి విద్యుత్ వైర్లు కిందికి ఉండటంతోనే ప్రమాదం జరిగిందని, అక్కడ విద్యుత్ పోల్ వేస్తే ఇబ్బంది ఉండదని సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే ప్రమాదంగా ఉన్న ప్రాంతంలో నూతన విద్యుత్ పోల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మహేష్, సర్పంచ్ వంశీ, గుల్లపేట మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి, నాయకులు గంగారెడ్డి, పులి మల్లేశం గౌడ్, వేణు రావు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన

స్వల్పకాలిక విత్తనాలు వేయాలని

శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ భాస్కర్ సూచన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామ రైతు వేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం,ప్రస్తుతం వేయవలసిన ఆరుతడి పంటలపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు,విత్తన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ. విజయ్ భాస్కర్,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, ఎడిఎ తిరుపతి నాయక్,వివిధ మార్కెట్ కమిటీల చైర్మన్లు,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ,ఎల్ నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అతి తక్కువ కాలపరిమితి కలిగిన ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపాలని సూచించారు. నీటి వినియోగం తక్కువగా ఉండే కంది,పెసర, మినుములు, అనుములు,కూరగాయలు, ఆకుకూరలతో పాటు మొక్కజొన్న,జొన్న,సజ్జ, ఆముదం వంటి తక్కువ కాలపు విత్తనాలను పొలాలలో విత్తుకోవాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాటు చేసిన ఈ విత్తన మేళా ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా,ప్రస్తుతం చేలలో వేసిన వివిధ రకాల పంటలలో వాతావరణ మార్పులకు అనుగుణంగా పాటించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి మనోజ్ఞ,అధికారులు రవీందర్,అభ్యుదయ రైతులు శ్రీనివాస్,గంగారెడ్డి, రామారావు,రమేష్ రెడ్డి,శంకరయ్య,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ పథకాలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష త్వరగా నెరవేర్చాలని తెలంగాణ ప్రజా ప్రభుత్వం మేని ఫెస్టోలో పెట్టిన విధంగా 250 చదరపు గజాలు ఇంటి స్థలం, 25 వేల రూపాయల పెన్షన్, ఉచిత రైలు పాస్, ఉచిత బస్ పాస్, సంక్షేమ పథకాలలో 20!! ఉద్యమకారులకు కేటాయించాలనీ అన్నారు. ఉద్యమకారులను గుర్తించడానికి కేకే కమిటీ ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ కేకే కమిటీ ద్వారా నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారులకు విశ్వాసం ఉందని, త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఉద్యమకారులకు ఊపిరి పోయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంథని అసెంబ్లీ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, కమాన్పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు ఆసరాగా బీర్పూర్ వ్యవసాయ శాఖ

రైతు వేదికలో వైభవంగా ప్రారంభమైన విత్తన మేళా



బీర్పూర్ ప్రభాత వార్త :జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని (సిరిపురం) రైతువేదిక ప్రాంగణంలో సోమవారం విత్తన మేళా కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఎన్. తిరుపతి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలుస్తూ చూపించిన చొరవను పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏఓ తిరుపతి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన రైతులు నష్టపోకుండా ఉండేందుకు, తక్కువ వర్షపాతంతో పండే ఆరుతడి పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఈ విత్తన మేళాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. అన్నదాత శ్రేయస్సే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తున్న వ్యవసాయ అధికారులు, రైతులకు ఏ కష్టం రాకుండా సరైన సమయంలో నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రైతులు కేవలం వరి పంటపైనే ఆధారపడకుండా కందులు, పెసర్లు, బొబ్బర్లు (అలసందలు), ఉలవలు, మక్కలు, పత్తి, కూరగాయలు మరియు పూల విత్తనాలు వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీ ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతన్నల సాగు వ్యయం తగ్గించి, లాభసాటి వ్యవసాయం వైపు నడిపించేందుకు వ్యవసాయ అధికారుల బృందం పడుతున్న తపనను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. డీలర్ల సమన్వయంతో వివిధ రకాల నాణ్యమైన విత్తనాలతో పాటు సబ్సిడీ కంది విత్తనాలను మేళాలో అందుబాటులో ఉంచారు. అనంతరం ఎంపీడీఓ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు మాట్లాడగా, రైతు సంక్షేమం కోసం వ్యవసాయ శాఖ అందిస్తున్న మార్గదర్శకాలను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. భీమేష్, ఏ.ఈ.ఓ లు అయ్యోరీ వినోద్, వడ్లూరి శిరీష, హెచ్.ఈ.ఓ భూక్యా రాజేష్, బీర్పూర్ మండల సొసైటీ చైర్మన్లు ముప్పాల రామచందర్ రావు, నవీన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరేశం మరియు వివిధ గ్రామాల సర్పంచులు హరీష్, రంగు లక్ష్మణ్, ఎడ్ల సృజననుశీల్, బనుక సతీష్, బోడ సాగర్, బి. నర్సయ్య, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, సీడ్ అండ్ ఫెర్టిలైజర్ షాపుల డీలర్లు మరియు వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీని పెద్దపల్లి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చిందం మహేష్, ఎంపీఓ మూల,సమ్మిరెడ్డి జెడ్పి డిప్యూటీ సిఈఓ సంజీవరావును శాలువాతో ఘనంగా సన్మానించారు.



సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయం సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి బుధవారం రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు ఉదయం 6:30 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, హారతి అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రత్యేక పల్లకి సేవ, మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాదం, సాయంత్రం 7:15 గంటలకు అభిషేకం అనంతరం పల్లకి సేవ, రాత్రి ఏడు గంటలకు సత్సంగ్, భజన కార్యక్రమం ఉంటుందని అనంతరం అల్పాహార కార్యక్రమం ఆలయంలో ఉంటుందని తెలిపారు. అన్న ప్రసాదం చేయదలచిన వారు ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు. భక్తులు, ఆలయ ట్రస్టు సభ్యులు, సాయి బాంధవులు కార్యక్రమంలో పాల్గొన్న విజయవంతం చేయాలని ఆలయ కమిటీ తెలిపింది.

క్రమశిక్షణ, పట్టుదలతోనే విజయాలు

కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్



రామడుగు, ప్రభాత వార్త : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎంచుకున్న లక్ష్యం సులభంగా సాధ్యమవుతాయని, బద్దకంతో ఎలాంటి విజయాలను పొందలేమని సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. మండలం లోని వెలిచాల గ్రామానికి చెందిన మీస శ్రీకాంత్ అనే పూర్వ విద్యార్థి మెడికల్ మేల్ నర్సింగ్ ఆఫీసర్ గా ఇటీవల సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను సోమవారం నాడు స్కూల్ కర స్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం అభి నందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో కృషిచేస్తే సాధించలేనిదంటూ ఏదీలేదని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ఇప్పటివరకు తమ పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు 50 మందికి పైగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరి సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలోటీచర్స్ పాల్గొన్నారు.

గుర్రం రవీందర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

కొనియాడిన ఆర్ బి వి ఆర్ ఆర్ మాజీ కోశాధికారి కాసర్ల



చొప్పదండి, ప్రభాతవార్త: రైతు సమస్యల పరిష్కారం కోసం గుర్రం రవీందర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం మాజీ కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి కొనియాడారు. సోమవారం చొప్పదండి లోగల రెడ్డి సంఘం పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రవీందర్ రెడ్డి చిత్రపటానికి జిల్లా రెడ్డి సంఘం, సంఘ పరిరక్షణ కమిటీ నాయకులతో కలిసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం అడ్వైజరీ కమిటి సభ్యులు భూంపెల్లి రాఘవ రెడ్డి, చొప్పదండి రెడ్డి సంఘం నాయకులు గుర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గన్ను మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ దారం జగన్నాథ రెడ్డి, నాయకులు గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం శ్రీపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

రామపట్నం సర్పంచ్ మానవత్వం

ఆపరేషన్ అయిన మహిళకు ధైర్యం చెప్పిన రామ్మోహన్రావు

గోవిందరావుపేట ప్రభాతవార్త రామపట్నం గ్రామానికి చెందిన దబ్బగట్ల సాంబలక్ష్మికి కడుపులో గడ్డలు రావడంతో వరుసగా రెండుసార్లు ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోరం రామ్మోహన్రావు సోమవారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. "మేము మీకు అండగా ఉన్నాం, ధైర్యంగా ఉండండి" అంటూ భరోసా ఇచ్చారు.సర్పంచ్ మానవీయంగా స్పందించడాన్ని గ్రామస్థులు అభినందించారు.

తల్లిని కోల్పోయిన నలుగురు చిన్నారులకు ఎమ్మెల్యే భరోసా

కారులో ఎక్కించుకొని పాఠశాలలో చేర్పించిన ఎమ్మెల్యే

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాలప్రభాతవార్త మల్యాల మండలం తక్కలపల్లి లో ఇటీవల తల్లిని కోల్పోయి అనాధలైన నలుగురు ఆడపిల్లలకు జీవితాంతం తాను అండగా ఉంటానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసానిచ్చారు, ఇటీవల



కనక శారద అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె నలుగురు కూతుళ్లు అనాధలయ్యారు, దీంతో ఎమ్మెల్యే సత్యం ఆ కుటుంబానికి తోడుగా ఉంటానని పరామర్శించి లక్ష రూపాయలు కూడా ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు, అంతేకాకుండా ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులకు అండగా ఉంటానని, ఈ మేరకు సోమవారం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు ఎమ్మెల్యే స్వయానా తన కారులో ఇద్దరు బాలికలను తీసుకెళ్లి అడ్మిషన్ ఫారం నింపి పాఠశాలలో చేర్పించారు, ఇకపై వీరిని నా సొంత బిడ్డల వలే బాధ్యతను భుజాన వేసుకుంటానని పిల్లల విద్య, ఆరోగ్యం భవిష్యత్తు కోసం తాను అండగా నిలుస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు,

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుండే అవగాహన పొందాలి

హన్సి ఫౌండేషన్ చైర్మన్ డా, మర్రి మహేష్ రెడ్డి



మల్యాలప్రభాతవార్త చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకు విద్యార్థి దశ నుండే అవగాహన పొందాలని హన్సి ఫౌండేషన్ రిస్టోర్ ఎర్త్ చైర్మన్ , ప్రముఖ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి అన్నారు, సోమవారం మల్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర బాలికల హై స్కూల్ లో గ్రీన్ చాలెంజ్ లో భాగంగా విద్యార్థులకు మొక్కలను పెంచేందుకు గాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీడ్ బాల్ తయారీ పై అవగాహన కల్పించారు, మానవాళి మనుగడకు భవిష్యత్ తరాలకు చెట్లను విరివిగా పెంచి పర్యావరణం కాపాడాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా విద్యార్థులచే సీడ్స్ బాల్స్ తయారు చేయించి వారికి పంపిణీ చేశారు, వీటిని ప్రతి ఇంట్లో పరిసరాలలో నాటాలని, విద్యార్థులు హరితహారం లో పాల్గొనాలన్నారు, కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల జయప్రసాద్ ,ఎంఈఓ జయసింహారావు, వార్డు సభ్యులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విత్తన మేళ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మల్యాలప్రభాతవార్త మండల కేంద్రంలోని రైతు వేదిక లో సోమ వారం విత్తన మేళ నిర్వహించారు, ఈ నెల 29 వ తేదీ వరకు నిర్వహించే ఈ మేళాలో ఖరీఫ్ సీజన్ కు రైతులకు కందులు, పెసర, అనుములు, పత్తి, మొక్కజొన్న తోపాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలి పారు, ప్రస్తుతం ఎలినినో ప్రభావ పరిస్థితుల వల్ల వర్షాలు తక్కువ కురుస్తున్నందున ముఖ్యంగా వరి పంట సాగు చేసే రైతులు వరి పంట తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్, మరియు పూల తోటల సాగు పై దృష్టి సారించాలన్నారు. పామ్ ఆయిల్ తోటలు పెంపకం, రాయితీ వివరాలు, కూరగాయల సాగు పై ఉద్యమ అధికారి అనిల్ వివరించారు, అనంతరం ఆయిల్ ఫామ్ తోటల సాగును క్షేత్రస్థాయిలో రైతులతోకలిసి పరిశీలించారు,కార్యక్రమంలో సర్పంచ్ జయ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు

ఇంకుడు గుంతలే భూగర్భ జలాలను పెంచుతాయి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో సోమవారం ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలను జగిత్యాల జిల్లా అధికారి రఘువరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటి ప్రాముఖ్యత కోసం ఈరోజు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో నిర్మించు కోవడానికివర్షపు నీరు ఒకచోట చేరే ప్రాంతంలో 1.2 మీటర్ల పొడవు 1.2 మీటర్ల వెడల్పు 1.8 మీటర్ల లోతు తో నిర్మించుకోవాలన్నారు.ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందిస్తుందనీ, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజుమ తో పాటు ఏఈలు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

కల్లెడ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

ప్రభాతవార్త పర్వతగిరి : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో సోమవారం రోజున విజేత గ్రామైక్య సంఘం మహాసభ అధ్యక్షురాలు స్వప్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం నకు గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది. గ్రామ సర్పంచ్ మహిళా సంఘాలను వారు సాధించిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు పలు రకాల ఆర్థికపరమైన సామాజిక పరమైన కార్యక్రమాలు పాల్గొంటున్న మహిళలు వారు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. మహిళా సంఘాల బలోపేతం కోసం గ్రామ సంఘాల లాభం వైపు నడిపిస్తున్న మహేశ్వరినీ అభినందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ కల్లెడ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దు తామని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ , దేవేంద్ర , పంచాయతీ కార్యదర్శి స్వర్ణ , సంఘ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈపీఎఫ్-ఈఎస్ఐసీ అవగాహన సదస్సు

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి త్రీ ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం సోమవారం ఈపీఎఫ్, ఈఎస్ఐసీ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఈపీఎఫ్ కరీంనగర్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి జి. నరేష్, సీనియర్ అసిస్టెంట్ ఎన్. శ్రీధర్, రామగుండం ఈఎస్ఐసీ మేనేజర్ ఆర్. శ్రీకర్, అసిస్టెంట్ మేనేజర్ కిరణ్ కుమార్ హాజరై ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈఎస్ఐసీ పథకాల ప్రయోజనాలు, ఉద్యోగుల హక్కులు, సామాజిక భద్రత, వైద్య సేవలు, పెన్షన్, బీమా, నామినేషన్, క్లెయిమ్ ప్రక్రియలపై సమగ్రంగా వివరించారు. ఉద్యోగులు తమ ఖాతాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. అధికారులు ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చి ఈపీఎఫ్ ఈఎస్ఐసి పథకాల ద్వారా లభించే ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ పీ. శరవణన్, కెమిస్ట్ కె. సంతోష్ రెడ్డి, డివైపిఎం వంశీధర్, సీనియర్ పిఓ రాజేశం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వి.పీ. వర్గీస్ ఇంజినీర్స్ కాంట్రాక్టర్స్ సంస్థ కాంట్రాక్టర్ వేముల శ్రీనివాస్ రావు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా లయన్స్ క్లబ్

సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ఆర్‌జీ త్రీ జిఎం సుంకరి మధుసూదన్

రామగిరి ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తూ సమాజ సేవ లో ముందుంటున్న లయన్స్ క్లబ్ సేవలు అభిందనీయమని ఆర్ జి త్రి జి యం సుంకర మధుసూదన్ అన్నారు. రామగిరి మండలంలోని నాగేపల్లి, రత్నాపూర్ గ్రామాల్లో సోమవారంలయన్స్ క్లబ్ డైరెక్టర్,ఐ న్టియుసి బ్రాంచ్ సెక్రటరీ లయన్ బెల్లం శ్రీను-జ్యోతి యాదవ్ సహకారంతో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి జిఎం మధుసూదన్ తో పాటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షురాలు డా. శరణ్య మారుతి యాదవ్ విచ్చేసి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించడం సమాజానికి చేసే గొప్ప సేవ అని పేర్కొన్నారు. విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతమవుతుందని, విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు.విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగ పెళ్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ కార్యదర్శి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, పాస్ట్ ప్రెసిడెంట్లు మొల్మూరి శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్, క్లబ్ డైరెక్టర్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు, క్లబ్ చైర్ పర్సన్ కొప్పుల శ్రీపాద రావు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, ఆరెల్లి కొమురయ్య గౌడ్, నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, రామగిరి మండలం బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతుకూరి అవినాష్ ,నాగేపల్లి ఉప సర్పంచ్ సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ ప్రవీణ్ కుమార్, గొల్లపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



రత్నాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి దత్తత తీసుకోండి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రాలు అందించిన

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీని అభివృద్ధి విషయంలో దత్తత తీసుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు కోరారు. ఈ మేరకు హైదరాబాదులో ఆయనను ఆదివారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలు అందించారు. రామగిరి ఖిల్లా మేడిపల్లి శివారులో ఇండస్ట్రీయలు పార్కుకు 200 ఎకరాల భూమిని తీసుకున్నారు కాబట్టి అభివృద్ధి విషయంలో అదే తరహాలో చేయాలని వారు కోరారు. రత్నాపూర్, రాం నగర్,సంజీవ్ నగర్, లక్ష్మీ నగర్ ప్లాట్ లలో సిమెంట్ రోడ్ లు మురికి కాలువలు నిర్మించాలని కోరారు.రత్నాపూర్ఎస్.సి కాలనీ మధ్య ఎలాంటి గృహాలు పోకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు సిమెంట్ రోడ్డు వేయాలని కోరారు. రామగిరి ఖిల్లారత్నాపూర్ మధ్య డబుల్ రోడ్డు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని పల్లె మీద నుండి రామగిరి ఖిల్లా వరకు మట్టి రోడ్డును తారు లేదా సిమెంట్ రోడ్డు గా మార్చాలని కోరారు. సెంటినరీ కాలనీ నర్సరీ నుండి రత్నాపూర్ వరకు డబుల్ రోడ్డు చేసి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఆర్!!బి రోడ్డు నుండి సంజీవనగర్ మీదుగా రత్నాపూర్ వరకు డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ చేయాలని,వాగు పై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఇండస్ట్రియల్ పార్కులో స్థానిక నిర్వాసితులకు స్థానికులకే ఉద్యోగ అవకాశలు కల్పించాలని కోరారు. మణుగూరు నుండి రామగుండం వరకు నిర్మిస్తున్న రైల్వే లైన్ లో భాగంగా రత్నాపూర్ రామగిరి ఖిల్లా వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి ప్రాంతమైన రత్నాపూర్, నాగపల్లి, పన్నూరు, సెంటినరీ కాలనీ, కల్వచర్ల గ్రామంలో మూడు జాతులైన పందులు కుక్కలు, కోతులు గ్రామస్తులను ముప్పు తిప్పల పెడుతున్నాయి సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించి వీటిని దూర ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టండని కోరుతున్నాము. మేడిపల్లి శివారులో యాదవ సంఘం, గౌడ సంఘం, దళితల సంఘం కు సంబంధించిన భూములకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టండి. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయిస్తాం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టండి. రత్నాపూర్, రాంనగర్ రజకులకు మడేలయ్య దేవాలయల నిర్మాణం కు నిధులు మంజూరు చేయండి. మేడిపల్లి శివారులో కబరస్థాన్, ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం కు 20 ఎకరాల స్థలము మంజూరు చేయండి. నాగ పల్లి ఎక్స్ రోడ్డు నుండి రత్నాపూర్ ఆర్ అండ్ బి రోడ్డు పక్కన డ్రైనేజ్ నిర్మించండి. పై అభివృద్ధి పనులకు ఒక స్పెషల్ ఆఫీసర్ నియమించి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందేవేన.కుమార్,జక్కుల చందన్, పబ్బ మొగిలి,ఖండే.కిష్టయ్య,ముడుసు నర్సయ్య,ఓర్రె సురేష్,తన్నీరు ప్రదీప్,తిట్ల శ్రీనివాస్, ఇజ్జగిరి సంపత్,కేశవేన మల్లేష్, జంగేటి కుమార్,భోగే సతీష్, ధర్ముల సంజీవ్,కెక్కర్ల మోహన్, దాసరి మల్లి, బెజ్జుల సంజీవ్,మండలి శంకర్,సోమారపు కనకయ్య,మండలి శ్రీనివాస్, దొంతులు మణి, ఏండ్ల అవినాష్,కొండ శంకర్ పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నాలుగు రకాలుగా చెత్త సేకరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ కింద సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ను పకడ్బందీగా అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఇళ్ల వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించే వినూత్న విధానానికి శ్రీకారం చుట్టారు.స్థానిక జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద సోమవారం ఏర్పాటు చేసిన నాలుగు రకాల చెత్త డబ్బాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త విభజనపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.నాలుగు రంగుల చెత్త డబ్బాల వివరాలుప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కింది విధంగా నాలుగు రకాలుగా వేరు చేసి, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య వాహనాలకు అందజేయాలని కలెక్టర్ సూచించారు:ఆకుపచ్చ డబ్బా వంట వ్యర్థాలు, కూరగాయల తొక్కలు తదితర తడి చెత్త కోసం.నీలం రంగు డబ్బా ప్లాస్టిక్, కాగితం, ఆట్టలు, గాజు వంటి పొడి చెత్త కోసం.ఎరుపు రంగు డబ్బా డైపర్లు, శానిటరీ ప్యాడ్స్ వంటి శానిటరీ చెత్త కోసం. నలుపు రంగు డబ్బా గృహావసరాలలో వాడే రసాయనాలు, గడువు తీరిన మందులు, బ్యాటరీలు వంటి హానికరమైన ప్రత్యేక చెత్త కోసం.ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధనప్రీంకోర్టు ఆదేశాల అనుగుణంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెత్తను రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, ఇంటిదగ్గరే విభజించి పంచాయతీ సిబ్బందికి అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు.



మహంకాళీ బోనాలకు మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం



మంథని ప్రభాతవార్త:

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆషాఢమాస బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆలయ పాలకమండలి సభ్యులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో మంత్రిని కలిసిన పాలకమండలి ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆగస్టు 2న జరిగే బోనాల ఉత్సవం, ఆగస్టు 3న నిర్వహించే రంగం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా ఈవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రామతీర్థ శర్మ, వేణుమాధవ శర్మ వేదమంత్రోచ్చారణలతో మంత్రిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవీవర ప్రసాద్, మంత్రి సోనాల్, మల్లిఖార్జున్, గంటా గీత, కిరణ్ ముప్పిడి తదితరులు పాల్గొన్నారు.

మంథని బీసీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

ఆర్ల సందీప్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు

మంథని రూరల్ ప్రభాతవార్త:



హాస్టల్లోని సమస్యలు తెలుసుకోవటానికి వెళితే హాస్టల్ కి తాళం వేసి మూసి ఉన్నది మంథనిలో వరుసగా హాస్టల్లో మూతపడడానికి కారణం హాస్టల్ వార్డెన్లు జిల్లా అధికారుల నిరక్ష్యం స్పష్టంగా కనబడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంథని ఎస్సీ బాలికల హాస్టల్ (ఎస్ఎంహెచ్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వేతనాలు తీసుకుంటూ విధులు సక్రమంగా నిర్వహించకుండా హాస్టల్ లు మూతపడడానికి అధికారులు కారణమవుతున్నారని అన్నారు.అధికారుల నిరక్ష్యం మూలంగానే మంథనిలో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. మంథనిలో కాలేజీలు పాఠశాలలు నడుస్తున్న క్రమంలో హాస్టల్లు మూతపడి ఉండడం ఏంటని మండిపడ్డారు.అడ్మిషన్లు అవుతున్న క్రమంలో హాస్టల్లు తలుపులు వేసి తాళాలు ఉంటే మరి అడ్మిషన్లు ఏ విధంగా జరుగుతాయని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా మంథని లోని ఎస్సీ బాలికల హాస్టల్ కూడా అదే పరిస్థితిలో తలుపులకు తాళాలు వేసి కొనసాగుతుంది అన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రంలోనే హాస్టల్ కాలేజీల పరిస్థితి ఇలా కొనసాగడం విచారకరమని అన్నారు. మంత్రి వెంటనే స్పందించి మంథని నియోజకవర్గ లో ఉన్న హాస్టల్ లు సాంఘిక సంక్షేమ హాస్టల్ గురుకుల పాఠశాలలు ప్రభుత్వ కాలేజీలు ప్రభుత్వ పాఠశాలలో సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బండెల రాజ్ కుమార్,అఖిల్,మహేందర్, కిరణ్,చరణ్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే లో 17 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల

సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీ, యాక్షన్ ప్యాడీ బకాయిల చెల్లింపు, గత సీజన్ల సీఎంఆర్ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, బాయిల్, రా రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎఫ్ సీ ఐ అధికారి తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు .రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.యాక్షన్ ప్యాడీ బకాయిలు గడువులోగా చెల్లించాలని స్పష్టం చేశారు. గత సీజన్ల సీఎంఆర్ ఇవ్వడంలో జాప్యం చేయవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కచ్చితంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ ఐ డీఎం రవి ప్రకాశ్, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు. సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

బోయిన్ పల్లి మండలం, (ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలంలోని బూరుగుపల్లి , జగ్గారావు పల్లి , వరద వెల్లి గ్రామ పంచాయతీ లలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తహసిల్దార్ ఎండీ జలీల్ మోయిన్ నుద్దిన్ మండల వ్యవసాయ అధికారి ప్రణీత మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పద్ధతులను ఆలోచించి పంటలను వేయాలని తెలిపారు. దీర్ఘకాలికంగా ఒకే రకమైన వరి వేయకుండా వేరే పంటల వైపు కూడా మొగ్గు చూపి రైతులు వేసుకోవాలని పేర్కొన్నారు. వివిధ మండల శాఖ అధికారులు జలసిరి, రెవెన్యూ సమస్యలపై ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య , జగ్గారావు పల్లి గ్రామ సర్పంచ్ సుద్దాల మధు, వరద వెల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బూరుగు పల్లి ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య, బూరుగు పల్లి గ్రామ వార్డు సభ్యులు అక్కరాజు తిరుపతి , అతికం రాజశేఖర్ గౌడ్, కళ్లేపల్లి మమత, బరిగే రాధా గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

వైద్య చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా అత్యవసర చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 3,50,000 రూపాయల విలువ గల ఎల్ఓసిని మంజూరు చేశారని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోట్టే ప్రభాకర్ తెలిపారు. వైద్యం కోసం విలువ ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కుటుంబ సభ్యులుకృతజ్ఞతలు తెలిపారు.

చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్‌కు హెచ్చరిక

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :





ప్రజావాణిలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులు, ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? నాణ్యతా ఎలా ఉంది? అని ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె ఇతర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. అక్కడి నుంచి విద్యార్థుల వసతి గదులకు వెళ్లి , టాయిలెట్లు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

వెంటనే సమస్యలు పరిష్కరించాలి

విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ను పిలిపించి.. జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వేములవాడ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇటీవల తనిఖీ చేసి.. నిర్వహణలో లోపాలను గుర్తించారు. విచారణ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.విద్యార్థులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి పాఠ్యాంశం కీలకమని ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వసతులను సద్వినియోగం చేసుకొని.. విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు

కస్తూర్బా కళాశాల్లో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

ఎంపిసీ.బైపిసీ గ్రూపుల్లో ప్రవేశాలు స్పెషల్ ఆఫీసర్ శారద

అన్నపురెడ్డిపల్లి, జులై 27(ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల(కేజీబీవీ) కళాశాల్లో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసంకు అడ్మిషన్లు జరుగుతున్నాయని.కేజీబీవీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ శారద తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసీ.బైపిసీ గ్రూపుల్లో ప్రవేశాలు ఉన్నాయని. ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లకు అర్హత కల్గిన విద్యార్థినులు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఓ కోరారు.ఆసక్తి గల విద్యార్థినులు అవసరమైన ధ్రువపత్రాలతో నేరుగా కళాశాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అడ్మిషన్ల ప్రక్రియ జులై 31 తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు.

ఉదారత చాటుకున్న గురువు

బోయిన్ పల్లి మండలం ,(ప్రభాత వార్త)



బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు గుండేటి చంద్రమోళి ఎస్ ఎ పక్క గ్రామం గుండన్నపల్లి నుండి రోజు స్కూల్ కు 2 కిలో మీటర్లు నడిచి వస్తున్న విద్యార్థిని గుంట అనుశ్రీ కి సైకిల్ కొనిచ్చారు. ఈ సందర్భంగా స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ విద్యను బోధించే గురువులు విద్యార్థులకు విద్య బుద్దులు నేర్పడం తో పాటు వారి స్థితి గతుల గురించి , బాగోగుల గురించి ఆలోచించడం శుభ పరిణామం అన్నారు. పాఠశాల కు సంబంధించి ఏ అవసరం ఉన్న నేను మా పాలకవర్గం అందుబాటులో ఉంటుందని తెలిపారు, స్కూల్ విద్యార్థుల తరపున గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, గంగాధర గంగాజమున , చిలుముల శ్రీమణి, కొట్టపల్లి రమ్యశ్రీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జైల్ భరో కార్యక్రమాన్ని జయ ప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్



బోయిన్ పల్లి మండలం (ప్రభాత వార్త) ఈనెల ఆగస్టు 10న క్విట్ ఇండియా స్ఫూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని కనీస వేతనం 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే వికసిత్ భారత్ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నంపేట గ్రామస్తులు రామంచ ప్రభాకర్, గోల్కొండ దేవయ్య, పర్లపల్లి అంజయ్య, రేగళ్ల ముండయ్య ,అత్తిని ఎర్రయ్య, రేణుక ,గుండా జ్యోతి, మేర భాగ్య, లచ్చవ్వ,తదితరులు పాల్గొన్నారు.

బాధితుల ఫిర్యాదులను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: బాధితుల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుడితో పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, అందిన అర్జీలపై తక్షణమే స్పందించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎసఐలతో ఫోన్‌లో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను, పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించి త్వరితగతిన విచారణ పూరి చేసి, బాధితులకు చట్ట పరిధిలో సత్వర పరిష్కారం చూపాలని క్షేత్రస్థాయి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి భయ సంకోచాలు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేదా పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

అనవసర వైద్య పరీక్షల పేరుతో కార్మికులపై ఆర్థిక భారం

సిబ్బంది అసభ్య ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి విజ్ఞప్తి



ఎన్టీపీసీ ప్రభాతవార్త:రామగుండం, జూలై 27: ఎన్టీపీసీ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షల విషయంలో అనవసర ఇబ్బందులు కల్పిస్తున్నారని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు ఆరోపించారు. బీపీ, షుగర్, గుండె సంబంధిత సమస్యల పేరుతో కాంట్రాక్ట్ కార్మికులను తాత్కాలికంగా అన్‌ఫిట్‌గా ప్రకటిస్తూ, సింగరేణి లేదా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈసీజీ పరీక్ష చేయించుకుని ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తీసుకురావాలని సూచిస్తున్నారని తెలిపారు.ఈసీజీ పరీక్ష కోసం ఒక్కో కార్మికుడు సుమారు రూ.2,000 నుంచి రూ.2,500 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, అలాగే కరీంనగర్‌లోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా వైద్య నివేదికలు తీసుకురావాలని కోరడం వల్ల కార్మికులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.అలాగే, కార్మికులు తమ సమస్యలను ప్రశ్నించినప్పుడు ఆసుపత్రి సిబ్బంది అసభ్యంగా ప్రవర్తిస్తూ దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై చర్చించేందుకు వెళ్లిన జేఏసీ నాయకులతో కూడా సిఎంఒ మర్యాదపూర్వకంగా వ్యవహరించలేదని, బయటకు వెళ్లాలని ఆదేశించారని తెలిపారు. ఓహెచ్‌ఎస్ కేంద్రంలో ఒక మహిళా సిబ్బంది కూడా జేఏసీ నాయకుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఎన్టీపీసీ యాజమాన్యం వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిలుక శంకర్, నాంపాని శంకర్, గేట్ల లక్ష్మారెడ్డి, బుజ్జగిరి భూమయ్య, ఆధారపు రాజమల్లయ్య, దగ్గుల సత్యం, చింతల సత్యం, ఆలేటి శ్రీనివాస్, ఆర్. లక్ష్మణ్, బి. బుచ్చయ్య, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

అంతర్గాం, ప్రభాత వార్త :



విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ లోనున్న ఫీజు రీ యింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని లింగా పూర్ లో ఫీజుల బకాయి బీజేపీ లడాయి కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరణ చేసి సంధ్యారాణి ఈ మేరకు మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం కాలేజీ లకు బకాయి పడ్డ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయి, స్కాలర్ షిప్ లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ప్రభుత్వంఅవలంబిస్తున్న నిరక్ష్య వైఖరి కారణంగా రూ.పది హేను వేలకోట్లు బకాయిలు పెండింగ్ లో ఉండగా బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చి ఫీజు బకాయిలు విడుదల చేసేవరకు విద్యార్థుల పక్షాన బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఫీజు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమం లో భాగంగా ఆగస్టు7 నుండి 12 వరకు ఐదు వేల మంది విద్యార్థుల తో జిల్లా కేంద్రం లో ర్యాలీ నిర్వహించడం తో పాటు ఆగస్టు 17,18 న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ముట్టడించ నున్నట్లు తెలిపారు.ఫీజు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమం లో విద్యార్థులు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం తో ఒత్తిడి తీసుకవచ్చి కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, బీజేవైఎం రామగుండం నియోజకవర్గం ఇంచార్జి మిడవెల్లి అంజనీ ప్రసాద్, శిలారపు కళ్యాణ్, హరీష్, అనిల్, భూమయ్య, మాడ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు....

సింగరేణి భవిష్యత్‌పై ఐఎన్‌టీయూసీ సమీక్ష

12వ జేబీసీసీఐ వేజ్‌బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్

కొత్త బొగ్గు గనుల సాధన, పెండింగ్ హామీల అమలుపై కీలక తీర్మానాలు

గోదావరిఖని,ప్రభాత వార్త:



సింగరేణి సంస్థ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు గనుల సాధన, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం, 12వ జేబీసీసీఐ వేజ్‌బోర్డు ఏర్పాటు కోసం సమిష్టిగా పోరాటం చేయాలని ఐఎన్‌టీయూసీ కోర్ కమిటీ నిర్ణయించింది. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, సంస్థ విస్తరణ, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు.సింగరేణి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి మరిన్ని బొగ్గు బ్లాకులను సంస్థకు కేటాయించేలా కృషి చేయాలని సమావేశం అభిప్రాయపడింది. కొత్త గనులు అందుబాటులోకి వస్తే సంస్థ విస్తరణతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని నాయకులు పేర్కొన్నారు.కార్మికుల వేతన సవరణను ఇకపై జాప్యం చేయకుండా 12వ జేబీసీసీఐ వేజ్‌బోర్డును వెంటనే ఏర్పాటు చేసి వేతన చర్చలు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని తీర్మానించారు. పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు న్యాయమైన వేతనాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో కార్మికులకు ఇచ్చిన పెండింగ్ హామీల అమలు, పర్క్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, సొంత ఇంటి పథకం, అలియాస్ నేమ్స్ సమస్య పరిష్కారం, విజిలెన్స్ కేసులకు సంబంధించిన అంశాలు, కొత్త బొగ్గు గనుల కేటాయింపు వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం, గనుల్లో భద్రతా ప్రమాణాల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు.యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు అన్ని ఏరియాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం, కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం, హైదరాబాద్‌లో జరగనున్న మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం, కార్మికుల సమస్యలను ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, అవసరమైతే ఉద్యమ కార్యాచరణ చేపట్టడం వంటి అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.సమావేశంలో డా. బి. జనక్ ప్రసాద్‌తో పాటు నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్‌రావు, వికాస్ కుమార్ యాదవ్, రామిశెట్టి నరేందర్, రఘుపతి రెడ్డి, జోగ బూచయ్య, వడ్డేపల్లి దాస్, లక్ష్మీపతి గౌడ్, పశునూటి రాజేందర్, ఎం.డి. అక్రమ్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, కలవెన శ్యామ్, శేషారత్నం, ఆరేపల్లి శ్రీనివాస్, అల్బర్ట్, కె. సదానందం (ఆర్‌జీ1), సత్యనారాయణ రెడ్డి (ఆర్‌జీ2), రవీందర్ రెడ్డి (ఆర్‌జీ 3), మధుకర్ రెడ్డి (బీహెచ్‌పీఎల్), దేవి భూమయ్య (ఎంఎం), పేరం శ్రీనివాస్ (బీపీఎల్), రజాక్ (కేజీఎం), పేతాంబర్‌రావు (సీఓఆర్), జే. వెంకటేశ్వర్లు (వైడీఎల్), కృష్ణంరాజు (ఎంఎన్‌ఆర్), కోటేశ్వర్‌రావు (ఎస్‌టీపీ), క్రాంతికుమార్, పేరం రమేష్, గరిగె స్వామి, తిరుపతి రాజు, రాపర్తి శ్రీనివాస్, లలిత తదితరులు పాల్గొని సింగరేణి అభివృద్ధి, కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, సంస్థ విస్తరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో తీసుకున్న తీర్మానాల అమలుకు దశలవారీ కార్యాచరణ చేపట్టాలని నాయకులు నిర్ణయించారు.

అర్హులకే జిల్లా కాంగ్రెస్ పగ్గాలు.. పారదర్శకంగా ఎంపిక

విలేకరుల సమావేశంలో జిల్లా పరిశీలకుడు హర్కర వేణుగోపాల్ రావు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపికను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకే బాధ్యతలు అప్పగిస్తామని కాంగ్రెస్ జిల్లా పరిశీలకుడు హర్కర వేణుగోపాల్ రావు స్పష్టం చేశారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అంకితభావం, ప్రజలతో అనుబంధం, పార్టీ కోసం చేసిన సేవలు, నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకొని అర్హులైన వారినే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక చేస్తామని వెల్లడించారు.పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అభ్యర్థితో విడివిడిగా సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని చెప్పారు. అలాగే సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు వివరించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేసేలా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేయడమే ఈ ప్రక్రియ లక్ష్యమని హర్కర వేణుగోపాల్ రావు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ గవియప్ప, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సిరాజ్ షేక్, పార్టీ ప్రధాన కార్యదర్శి హాజీ రాజ్, ఆత్రి చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రుబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే గురుకుల బాలుర జూనియర్ కళాశాలలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు, బాలికల జూనియర్ కళాశాలలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న సీట్లు, పదవ తరగతి మార్కులు, రిజర్వేషన్ కేటగిరి ప్రకారం కేటాయించబడతాయని పేర్కొన్నారు. మార్చి 2026లో పదో తరగతి ఉత్తీర్ణులై 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని చెప్పారు. ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు పదవ తరగతి మార్కుల మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్, పదవ తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. జూలై 28, 2026 మంగళవారం ఉదయం 10.00 గంటలకు భూపతిపూర్ క్రాస్ రోడ్, రాజీవ్ రహదారి, సుల్తానాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత తేదీన అవసరమైన ధ్రువపత్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని, అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9550446246 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వనరులను పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ప్రభాతవార్త ఖమ్మం కలెక్టరేట్ జులై 27. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు అయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నీటి వనరులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ సూచించారు. సోమవారం మధిర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు విత్తన మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ పీఎస్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడడంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, ప్రాజెక్టులలో నీటి నిల్వలు కూడా క్రమంగా తగ్గుతున్నందున రైతులు సాగు ప్రణాళికలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా కంది, పెసర, మినుములు, జొన్నలు, సజ్జలు, మరియు కూరగాయల వంటి తక్కువ నీటితో సాగు అయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు.